# తెలంగాణ ఎట్ ఎ గ్లాన్స్

## (Volume - 2)

## తెలంగాణ ఆర్థిక వ్యవస్థ
## &
## తెలంగాణ సామాజిక, ఆర్థిక ముఖ చిత్రం
## 2024



PRASANNA HARIKRISHNA'S WINNERS PUBLICATIONS

To order Books visit : www.targetgroups123.in

## పోటీపరీక్షల అభ్యర్థులకు సంక్షిప్త రూపంలో తెలంగాణ అంశాల సమగ్ర సమాచారం



ఇటీవల ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్ జిల్లాలలోని గ్రంథాలయాలు, స్టడీ సెంటర్‌లలో పోటీపరీక్షలకు సంబంధించిన అవగాహన సదస్సులు నిర్వహించి నప్పుడు నిరుద్యోగుల నుండి వచ్చిన వినతులను దృష్టిలో ఉంచుకొని నవంబర్, డిసెంబర్ నెలలో జరుగునున్న గ్రూప్-2, 3 పరీక్షలలో తెలంగాణ జాగ్రఫీ, ఎకానమీ, చరిత్ర, సంస్కృతి, ఉద్యమం, తెలంగాణ సమకాలీన అంశాలు, తెలంగాణ ప్రభుత్వ విధానాలు - పథకాలు వంటి అంశాలు కీలకపాత్ర పోషించ నున్న నేపథ్యంలో ఈ అంశాలను తెలంగాణ ఎట్ ఎ గ్లాన్స్ 5 Volumes రూపంలో అభ్యర్థులకు అందించాలని నిర్ణయించాము. ఈ ప్రక్రియలో భాగంగా అక్టోబర్ నెలలో ప్రతి వారం ఒక అంశం చొప్పున 5 అంశాలను అందించడం జరుగుతుంది.

మొదటి వారం - తెలంగాణ జాగ్రఫీ & 33 జిల్లాల సమగ్ర సమాచారం

రెండవ వారం - తెలంగాణ ఎకానమీ

మూడవ వారం - తెలంగాణ చరిత్ర, సంస్కృతి, ఉద్యమం

నాలుగవ వారం - తెలంగాణ సమకాలీన అంశాలు

ఐదవ వారం - తెలంగాణ ప్రభుత్వ విధానాలు, పథకాలు

మీ

ప్రసన్న హరికృష్ణ



To order Books visit : www.targetgroups123.in

# తెలంగాణ ఆర్థిక వ్యవస్థ - పర్యావలోకనం

## పరిచయం

దేశంలో 29వ రాష్ట్రంగా, జూన్ 2, 2014న హైదరాబాద్ రాజధానిగా దక్షిణ భారతదేశంలో శక్తివంతమైన భూ పరివేష్టిత రాష్ట్రముగా తెలంగాణ అవతరించింది. తెలంగాణ రాష్ట్రానికి ఉత్తరము మరియు పశ్చిమాన మహారాష్ట్ర, ఈశాన్యంలో ఛత్తీస్‌గఢ్, పశ్చిమాన కర్ణాటక, దక్షిణ మరియు తూర్పున ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు సరిహద్దులుగా కలవు. అలాగే, తూర్పు దక్కన్ పీఠభూమిలోని సారవంతమైన మైదానాల నుండి ఉత్తరాన ఉన్న పశ్చిమ కనుమలు వరకు ప్రకృతి ప్రసాదించిన సుందరమైన అడవులతో వైవిధ్యమానంగా వెలుగొందుతుంది. ఈ ప్రాంతం $15^0$50'10" - $19^0$55'4" ఉత్తర అక్షాంశాలు మరియు $77^0$14'8" - $81^0$19'16" తూర్పు రేఖాంశాల మధ్య విస్తరించి ఉంది.

జనాభా పరంగా తెలంగాణ రాష్ట్రం దేశంలో 12వ స్థానంలో ఉంది. 2011 జనాభా లెక్కల ప్రకారం 350.04 లక్షల మంది నివాసితులున్నారు. వైశాల్య పరంగా (1,12,077 చ.కి.మీ.) తెలంగాణ 11వ స్థానంలో ఉంది. రాష్ట్రంలో ఒక ప్రత్యేకమైన సామాజిక-ఆర్థిక లక్షణాలతో ఏర్పడిన 33 జిల్లాలలో జనాభా పంపిణీ చేయడము జరిగింది. గోదావరి మరియు కృష్ణా నదులు వరుసగా 79% మరియు 69% పరివాహక ప్రాంతాలను కలిగి ఉన్నాయి. రాష్ట్ర అధికార భాషలు తెలుగు మరియు ఉర్దూ. రాష్ట్రంలో 620 మండలాలు మరియు 12,769 గ్రామ పంచాయతీలు ఉన్నాయి.

## 1) స్థూల ఆర్థిక ధోరణులు

- ★ సేవా రంగం యొక్క సహకారంతో తెలంగాణ రాష్ట్ర స్థూల అదనపు విలువ (GSVA) పురోగమిస్తుంది. దాని తర్వాత పారిశ్రామిక, వ్యవసాయం మరియు అనుబంధ రంగాలు ఉన్నాయి.
- ★ 2023-24 ముందస్తు అంచనాల ప్రకారం, ప్రస్తుత ధరల వద్ద తెలంగాణ రాష్ట్ర స్థూల అదనపు విలువ (GSVA) లో సేవా రంగం వాటా 65.7% ఉండగా, గనులు మరియు త్రవ్వకాలతో పారిశ్రామిక రంగం 18.5% సహకారం అందించింది.
- ★ ఇక వ్యవసాయం మరియు అనుబంధ రంగాల సహకారం 15.8%గా నిలిచింది. తెలంగాణ తలసరి ఆదాయం 2014-15 లో రూ. 1,24,104 నుంచి 2023-24 నాటికి రూ. 3,47,299 కి పెరిగింది. అయితే, ఇదే కాలంలో తెలంగాణ మొత్తం అప్పు రూ. 72,658 కోట్ల నుంచి రూ. 6,71,757 కోట్లకు పెరిగి 824.5% గరిష్టానికి చేరుకుంది. ఫలితంగా, తలసరి రుణం కూడా గణనీయంగా పెరిగి రూ. 20,251 నుంచి రూ. 1,76,360 కి చేరింది. ఆదాయ వృద్ధితో పోల్చితే అప్పులో తీవ్ర పెరుగుదల అనేది ఆర్థిక స్థిరత్వాన్ని దెబ్బతీసి, ఖర్చులకు కూడా రుణాలు మీద ఆధారపడటాన్ని సూచిస్తుంది.
- ★ ఆదాయ లాభాలను అధిగమించే రుణంలో నిరంతర పెరుగుదల ఆదాయ ఉత్పత్తితో వ్యయాన్ని సమతుల్యం చేయడానికి మరియు దీర్ఘకాలిక ఆర్థిక స్థిరత్వాన్ని నిర్ధారించడానికి రుణాలపై ఆధారపడటాన్ని తగ్గించడానికి కఠినమైన ఆర్థిక సంస్కరణల యొక్క అవసరాన్ని మరియు ఆవశ్యకతను నొక్కి చెబుతుంది.

## 2) ప్రభుత్వ విత్తం (పబ్లిక్ ఫైనాన్స్)

రాబోయే ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వ వివిధ రంగాలలో గణనీయమైన నిధులను కేటాయించింది: రైతులకు మద్దతుగా వ్యవసాయ ఉత్పత్తుల ఉత్పాదకతను పెంపొందించడానికి వ్యవసాయానికి రూ. 19,746 కోట్లు, విద్యా రంగంలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి మరియు ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందుబాటులో ఉంచడానికి రూ. 21,389 కోట్లు, ఆరోగ్య సంరక్షణ సేవలు మరియు సౌకర్యాలను విస్తరించేందుకు వైద్య రంగానికి రూ. 11,500 కోట్లు, నీటిపారుదల మరియు స్థిరమైన వ్యవసాయానికి మద్దతు ఇవ్వడానికి నీటిపారుదల రంగం



To order Books visit : www.targetgroups123.in

కోసం రూ. 28,024 కోట్లు, ఇంధన మౌలిక సదుపాయాలను బలోపేతం చేసేందుకు విద్యుత్ ఉత్పత్తి సంస్థలు మరియు డిస్కమ్ లకు రూ.16,825 కోట్లు, గ్రామీణ మౌలిక సదుపాయాలు మరియు జీవనోపాధిని మెరుగుపరచడానికి పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధికి రూ.40,080 కోట్లు, పట్టణ పాలన మరియు వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందు కు పురపాలికల అభివృద్ధి కోసం రూ.11,692 కోట్లు, సామాజిక సమానత్వాన్ని ప్రోత్సహించేందుకు షెడ్యూల్డ్ కులాల సంక్షేమానికి రూ.21,874 కోట్లు, షెడ్యూల్డ్ తెగల సాధికారత కోసం వారి సంక్షేమానికి రూ.13,313 కోట్లు, వెనుకబడిన తరగతులను ఆదుకునేందుకు వారి సంక్షేమానికి రూ.8,000 కోట్లు, అల్ప సాంఖ్యక వర్గాల సమగ్రతను పెంపొందించడానికి మరియు వారి సంక్షేమానికి రూ.2,262 కోట్లు కేటాయించారు.

### 3) వ్యవసాయం మరియు అనుబంధ రంగాలు

- ★ వేగవంతమైన పారిశ్రామికీకరణ మరియు పట్టణీకరణ ఉన్నప్పటికీ, తెలంగాణలో వ్యవసాయ రంగమే ఎక్కువ మందికి కీలకమైన ప్రధాన ఆదాయ వనరుగా ఉంది.
- ★ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించడం, స్థిరమైన పద్ధతులను ప్రోత్సహించడం, నీటిపారుదల సౌకర్యాలను మెరుగుపరచడం మరియు వివిధ పథకాలు మరియు కార్యక్రమాల ద్వారా రైతులకు మద్దతు ఇవ్వడానికి నిత్యం ప్రయత్నిస్తుంది. సమతుల్య ఆర్థిక వృద్ధి, సామాజిక అభివృద్ధి మరియు పర్యా వరణ స్థిరత్వాన్ని పెంపొందించడంలో వ్యవసాయ రంగం శాశ్వత ప్రాముఖ్యతను సంతరించుకుంది.
- ★ ప్రస్తుత ధరల ప్రకారం తెలంగాణ స్థూల రాష్ట్ర అదనపు విలువ (GSVA)లో వ్యవసాయ రంగం వాటా 4%కి పెరిగింది.
- ★ 2022-23 ఆర్థిక సంవత్సరంలో (మొదటి సవరించి న అంచనాలు) ఈ రంగం సహకారం రూ.2,03,247 కోట్లు మాత్రమే ఉండగా, అది 2023-24 ఆర్థిక సంవత్సరంలో (ముందస్తు అంచనాలు) రూ.2,11,422 కోట్లకు పెరిగింది.

### 4) వ్యవసాయం

- ★ తెలంగాణలో సగటు కమతం పరిమాణం 2015-16 వ్యవసాయ గణన ప్రకారం 1.00 హెక్టార్లు ఉండగా, అది 2021-22 వ్యవసాయ గణన ప్రకారం 0.89 హెక్టార్లకు తగ్గింది.
- ★ వ్యవసాయ ఉత్పాదకత మరియు భూ నిర్వహణ పద్ధతు లలో ఏర్పడే సవాళ్లను నొక్కి చెబుతూనే, వ్యవసాయ కమతాల్లో ఏర్పడే విచిన్నతను తెలియజేస్తుంది.
- ★ ప్రభుత్వం రైతు భరోసా వంటి పెట్టుబడి కార్యక్రమాల ద్వారా వ్యవసాయ రంగానికి సంపూర్ణ మద్దతును ఇస్తుంది, అంటేనే ఇది నిజమైన రైతులకు ప్రాధాన్యతనివ్వడం మరియు వారి అవసరాలను మెరుగుపరచడానికి ఇప్పటికే ఉన్న పథకాలను మార్చడమే లక్ష్యంగా పెట్టుకుంది.
- ★ వ్యవసాయ రుణాల మాఫీ కార్యక్రమం అనేది, రైతులకు రుణ బాధల నుండి ఉపశమనం కలిగించడానికి, వ్యవసాయ కార్యకలాపాలలో మరింత నమ్మకంతో పెట్టుబడిని పెంపొందించడానికి ఏర్పాటు చేయబడింది. అలాగే, ప్రతికూల వాతావరణం, పంట తెగుళ్లవంటి ఊహించని ప్రకృతి వైపరిత్యాల నుండి ఆర్థిక భద్రతను అందించి, పంటల ఉత్పత్తికి సంబంధించిన నష్టాలను తగ్గించడానికి అవసరమైన సమగ్ర పంటల బీమా పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయుటకు ప్రణాళికలు సిద్ధమౌతున్నాయి.

### 5) ఉద్యానవన శాఖ

- ★ పంటల ఉత్పత్తిని వైవిధ్యపరచడానికి మరియు రైతుల ఆదాయాన్ని పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగును తీవ్రంగా ప్రోత్సహిస్తుంది.
- ★ 2024-25లో రూ.348.81 కోట్ల బడ్జెట్ తో నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ - ఆయిల్ పామ్ (NMEO-OP) పథకం క్రింద లక్ష ఎకరాల వరకు లబ్ధి చేకూర్చడమే లక్ష్యంగా పెట్టుకుంది.



To order Books visit : www.targetgroups123.in

★ తోటల సంరక్షణ, అంతర్ పంటల నిర్వహణ, దిగుబడి మరియు ఆదాయ మార్గాలను మెరుగుపరచడమే లక్ష్యంగా వ్యవసాయ శాఖ రైతులకు పూర్తి సహాయ సహకారాలను అందిస్తుంది.

★ 2024-25 నుండి 2028-29 వరకు రూ. 1279.53 కోట్ల వ్యయంతో ఆయిల్ ఫామ్ సాగును 3.50 లక్షల ఎకరాలకు విస్తరించాలనే లక్ష్యంగా పెట్టుకుంది.

### 6) పశు సంవర్ధక మరియు మత్స్య రంగం

★ సమృద్ధిగా ఉన్న పశు సంపదలో తెలంగాణ అగ్రగామిగా ఉంది.

★ ప్రస్తుతం రాష్ట్రంలో గొర్రెలు 190.63 లక్షలు, కోళ్లు 799.99 లక్షలు, గేదెలు 42.26 లక్షలు, మేకలు 49.35 లక్షలు, ఇతర పశువులు 42.31 లక్షలు మరియు పందులు 1.78 లక్షల జనాబా కల్గి ఉన్నాయి.

★ 2022-23 ఆర్థిక సంవత్సరములో తలసరి గుడ్ల లభ్యత 392 కాగా, మాంసం తలసరి లభ్యత 23.97 కిలోగ్రాములు.

### 7) అటవీ మరియు పర్యావరణం

★ మొత్తం భౌగోళిక అటవీ విస్తీర్ణం లో ప్రస్తుతం నమోదవుతున్న 24% విస్తీర్ణాన్ని 33%కి పెంచడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన కార్యక్రమమే వనమహోత్సవం.

★ ఈ కార్యక్రమం రెండు ప్రధాన రంగాలపై దృష్టి సారించింది, అందులో ఒకటి నిషేధిత అటవీ ప్రాంతాలలో చేపట్టాల్సిన కార్యక్రమాలు మరియు నిషేధిత అటవీ ప్రాంతాల వెలుపల చేపట్టాల్సిన కార్యక్రమాలు.

★ 2024-25 సంవత్సరానికి పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 1,009 లక్షల మొక్కలు, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 637 లక్షల మొక్కలు, అటవీశాఖ ఆధ్వర్యంలో 134 లక్షల మొక్కలు నాటి మొత్తంగా 2,002 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

### 8) సామాజిక మౌలిక సదుపాయలు మరియు అభివృద్ధి

★ ప్రగతిశీల సంక్షేమ రాష్ట్రంగా తెలంగాణ తన పౌరులందరికీ స్థిరమైన జీవన ప్రమాణాలను నిర్ధారించడమే లక్ష్యంగా సామాజిక మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి దృష్టి సారించింది. షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీలు), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీలు), వెనుకబడిన తరగతులు (బీసీలు) మరియు అల్ప సాంఖ్యక వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుంది.

★ ఆరోగ్యం మరియు విద్య సేవలను మెరుగుపరచడం మరియు పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల మధ్య సమతుల్య అభివృద్ధిని సాధించడంపై అమిత ప్రాధాన్యతనిస్తుంది.

### 9) సంక్షేమం

★ షెడ్యూల్డ్ కులాలు మరియు తెగలకు సంక్షేమ పథకాలను అమలు చేయడానికి "షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల ప్రత్యేక అభివృద్ధి నిధి చట్టం, 2017 (ప్రణాళిక, కేటాయింపు మరియు ఆర్థిక వనరుల వినియోగం)"ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది.

★ ఈ పథకం ప్రధాన ఉద్దేశ్యం, సామాజిక భద్రత, గౌరవం మరియు సమానత్వాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో పాటు ఆర్థిక, విద్యా మరియు మానవాభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో, షెడ్యూల్డ్ కులాల ప్రత్యేక అభివృద్ధి నిధికి (SCSDF) రూ. 36,750.48 కోట్లు కేటాయించారు.

★ ఇది మొత్తం రాష్ట్ర ప్రగతి పద్దులో 23.03% కాగా, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి కార్యక్రమాలకు రూ.14,648.94 కోట్లు ఖర్చు చేశారు. అదేవిధంగా, షెడ్యూల్డ్ తెగల ప్రత్యేక అభివృద్ధి నిధికి (STSDF) రూ.15,232.62 కోట్లు కేటాయించబడింది.

★ ఇది మొత్తం రాష్ట్ర ప్రగతి పద్దులో 9.45 శాతంకాగా, షెడ్యూల్డ్ తెగల అభివృద్ధికి రూ.10,398.96 కోట్లు ఖర్చు చేయబడింది.



To order Books visit : www.targetgroups123.in

- ★ కల్యాణలక్ష్మి/షాదీ ముబారక్ పథకం కింద 18 ఏళ్లు నిండిన అవివాహిత అమ్మాయిలకు వివాహ సమయంలో ప్రభుత్వం రూ.1,00,116 ఆర్థిక సహాయాన్ని అందిస్తోంది.
- ★ రాష్ట్రవ్యాప్తంగా షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతుల వారు మరియు అల్ప సంఖ్యాకులకు చెందిన కుటుంబాలలో ఆర్థిక భారాన్ని తగ్గించడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం.
- ★ ప్రేమ వివాహాలతో పాటు అన్ని కులాంతర వివాహాలకు కూడా ఈ పథకం విస్తరించబడింది.
- ★ 2023-24 ఆర్థిక సంవత్సరంలో 23,636 మంది షెడ్యూల్డ్ కులాల పెళ్లి కుమార్తెలకు రూ.236.67 కోట్లు, 17,715 షెడ్యూల్డ్ తెగల పెళ్లి కుమార్తెలకు రూ.177.38 కోట్లు, 83,067 వెనుకబడిన తరగతుల వారికి రూ.831.64 కోట్లు మరియు 41,858 అల్ప సంఖ్యాకులకు రూ.438.1.8 కోట్లు పంపిణీ చేయడం జరిగింది.

## 10) విద్య మరియు నైపుణ్యాభివృద్ధి

- ★ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మండలంలో ఒక అంతర్జాతీయ పాఠశాలను నెలకొల్పేందు కు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.
- ★ ఈ చొరవ ద్వారా విద్య నాణ్యతను మెరుగుపరచడం, ముఖ్యంగా మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులకు విద్యను మరిం త చేరువ చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది.
- ★ ఈ అంతర్జాతీ య పాఠశాలలు విద్యార్థులు ఉన్నత-స్థాయి విద్యను పొందేలా అధునాతన విద్యా సౌకర్యాలు మరియు పాఠ్యాంశాలను రూపొందిస్తాయి.
- ★ ఈ ప్రాజెక్ట్ అనేది ప్రభుత్వ విస్తృత విద్యా సంస్కరణల అమలులో భాగం.
- ★ ఇందులో రాష్ట్రవ్యాప్తంగా విద్యాపరమైన మౌలిక సదుపాయాలు మరియు అవకాశాలను మెరుగుపరచడానికి అనేక ఇతర కార్యక్రమాలు చేపట్టింది.
- ★ యువతకు అధునాతన విజ్ఞానాన్ని అందించడానికి మరియు వారిలోని నైపుణ్యాలను మెరుగుపరుచుటకు గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీలో మొదటి నైపుణ్యాభివృద్ధి యూనివర్సిటీని నెలకొల్పాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## 11) ఆరోగ్యం మరియు శ్రేయస్సు

- ★ రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రాష్ట్రంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ఉచిత వైద్యసేవ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచారు.
- ★ ఇందులో 1,672 వైద్య విధానాలు మరియు 32 ప్రత్యేక సేవలు ఉన్నాయి. ప్రస్తుతం 364 ప్రైవేట్ ఆసుపత్రులతో సహా 1406 ఆరోగ్య సౌకర్యా లు ఈ పథకం కింద నమోదు చేయబడ్డాయి.

## 12) స్త్రీలు మరియు పిల్లల సంక్షేమం

- ★ సమగ్రశిశు అభివృద్ధి పథకం (ICDS) అంగన్ వాడీ కేంద్రాల సేవల ప్రాజెక్ట్‌గా పిలవబడుతుంది.
- ★ రాష్ట్రంలోని 33 జిల్లాలలో మొత్తం 149 సమగ్ర శిశు అభివృద్ధి పథకం (ICDS) ప్రాజెక్ట్‌లు ఉన్నాయి.
- ★ వీటిలో 99 ప్రాజెక్ట్‌లు గ్రామీణ ప్రాంతాల్లో, 25 పట్టణ ప్రాంతాల్లో, 25 గిరిజన ప్రాంతాల్లో ఉన్నాయి.
- ★ ఈ 149 ప్రాజెక్ట్ ల క్రింద 35,700 అంగన్ వాడీ కేంద్రాలు (AWC లు) ఉన్నాయి.
- ★ ప్రతి కేంద్రం పిల్లలు ప్రాథమిక విద్యకు వెళ్లే ముందు నేర్చే బాల్య విద్యతో పాటు సూక్ష్మ పోషకాలు మరియు అనుబంధ పోషణ, ఆరోగ్య సంరక్షణకు అవసరమైన సేవలను అందించడానికి ఈ కేం ద్రాలు తోడ్పడుతున్నాయి, ఇవి రాష్ట్రంలోని మహిళలు మరియు పిల్లల సమగ్ర అభివృద్ధికి మరియు సాధికారతకు దోహదం చేస్తున్నాయి.

## 13) పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి

- ★ సమాజంలోని వివిధ బలహీన వర్గాలను రక్షించేందుకు రూపొందించిన సమగ్ర భద్రతా వలయంగా 'చేయూత' పెన్షన్ పథకం ప్రారంభించబడింది.



To order Books visit : www.targetgroups123.in

- ఈ పథకం వృద్ధులు మరియు వికలాంగులు, వితంతువులు, హెచ్ ఐవి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు, ఫైలేరియాతో బాధపడుతున్న 8 తెలంగాణ బోదకాల బాధితులు, నేత కార్మికులు, కల్లుగీత కార్మికులు, పేద బీడీ కార్మికులు, ఒంటరి మహిళలు మరియు డయాలసిస్ చేయించుకుంటున్న రోగులకు మద్దతునిస్తుంది.
- డిసెంబర్ 2023 నుండి మే 2024 వరకు, అన్ని వర్గాలలో 43 లక్షల మంది లబ్ధిదారులకు రూ.5774.15 కోట్లు పంపిణీ చేయబడింది.

## 14) పురపాలక మరియు పట్టణాభివృద్ధి

- మూసీ నది ఒడ్డున చారిత్రకమైన హైదరాబాద్ నగరం వెలసి ఉంది. ఈ మూసీ నది, సహజ సరస్సులైన ఉస్మాన్ సాగర్ మరియు హిమాయత్ సాగర్ లోకి ప్రవహిస్తుంది.
- హైదరాబాద్‌లో 55 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న మూసీ నది వెంబడి వివిధ వినోద ఉద్యా నవనాలు, పిల్లల కొరకు జల క్రీడలు, జలపాతాలు, వీది వ్యాపారాలు, మరియు షాపింగ్ మాల్స్ తో కూడిన సుందరమైన ప్రాంతంగా మార్చడానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుంది.
- చార్మినార్ మరియు కుతుబ్ షాహీ సమాదుల వంటి వారసత్వ ప్రదేశాలను కూడా ఈ ప్రాజెక్టుకు అనుసంధానించడం ద్వారా తెలంగాణలో పర్యాటక వ్యవస్థ బాగా అభివృద్ధి చెందుతుంది. అంతేకాకుండా, కలుషితమైన మూసీ నదిని పునరుజ్జీవింపజేయడం మరియు దాని ఆర్థిక మరియు సాంస్కృతిక సామర్థ్యాన్ని వెలికితీసేందుకు ప్రభుత్వం మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధే లక్ష్యంగా పెట్టుకుంది.
- ఈ ప్రయత్నాలకు మద్దతు గా ప్రభుత్వం 2024-25 ఓట్ -ఆన్ -అకౌంట్ బడ్జెట్ లో రూ.1,000 కోట్లు కేటాయించింది.

## 15) ఆర్థిక మౌలిక సదుపాయాలు

- పారిశ్రామిక మరియు సేవా రంగాలు ఉపాధి కల్పన, ఆదాయ వృద్ధి మరియు మొత్తం ఆర్థికాభివృద్ధికి గణనీయంగా దోహదం చేస్తున్నాయి.
- సమాచార సాంకేతికత మొదలు వస్త్ర మరియు తయారీ రంగాలలో ఉన్న పరిశ్రమలు విభిన్న ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్నాయి, ఇవి స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి (GSDP)కి గణనీయంగా ఉపయోగపడుతున్నాయి. ఇంకా, ఐటీ సేవలు, ఆరోగ్య సంరక్షణ, విద్య మరియు ఆతిథ్యంతో సహా సేవా రంగం జీవన నాణ్యతను పెంచుతుంది.
- పెట్టుబడులను ఆకర్షిస్తూ బలమైన ఆర్థిక వాతావరణాన్ని ప్రోత్సహిస్తుంది. తెలంగాణ పారిశ్రామిక మరియు సేవా రంగాలు ఆవిష్కరణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి మరియు నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తిని పెంపొందిస్తున్నాయి. తద్వారా దాని ఆర్థిక శ్రేయస్సు మరియు వృద్ధి పథానికి వెన్నెముకగా ఉన్నాయి.
- 2023-24 ఆర్థిక సంవత్సరంలో, సేవా రంగం ప్రస్తుత ధరల ప్రకారం స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి (GSDP)కి 65.7%వాటాను అందించి తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచింది.
- ఇది తెలంగాణ ఆర్థిక వృద్ధి మరియు చైతన్యాన్ని నడిపిం చడంలో ఈ రంగం యొక్క పాత్ర కీలకమని నొక్కి చెబుతుంది. దీనికి విరుద్ధంగా, భారతదేశ మొత్తం GDPకి సేవా రంగ సహకారం ప్రస్తుత ధరల ప్రకారం 54.9%గా ఉంది.
- జాతీయ సగటుతో పోల్చినపుడు తెలంగాణ గణనీయమైన ప్రగతి సాధించింది అని చెప్పవచ్చు.
- సాంకేతికత మరియు సమాచార, ఆరోగ్య సంరక్షణ, విద్య మరియు ఆర్థిక సేవలలో పటిష్టతను ఈ విజయం నొక్కి చెబుతుంది. అంతేకాక దేశంలోనే ప్రధాన ఆర్థిక శక్తి కేంద్రం గా తన స్థానాన్ని సుస్థిరపరచుకుంటుంది.

## 16) ఇంధన రంగం

- ఇంధన రంగ స్థూ ల రాష్ట్ర దేశీయోత్పత్తి (GSDP) ప్రస్తుత ధరల ప్రకారం రూ.2,291 కోట్లకు పెరిగింది.
- 2022-23 ఆర్థిక సంవత్సరంలో, మొదటి సవరించిన అంచనాల ప్రకారం ఈ రంగ GSDP రూ.22,229 కోట్లుకాగా, ఈ సంఖ్య ఇప్పుడు 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.24,520 కోట్లకు పెరిగిందని ముందస్తు అంచనాలు తెలియజేస్తున్నాయి.
- ఇది నిర్దిష్ట వ్యవధిలో ఇంధన రంగంలో ఆర్థిక కార్యకలాపాలను గణనీయంగా పెంచింది.



To order Books visit : www.targetgroups123.in

### 17) రవాణా

★ హరిత విప్లవ ఆవశ్యకతను ప్రోత్సహించడానికి మరియు వాయు కాలుష్యాన్ని తగ్గించడానికి, హైదరాబాద్ నగరం మరియు ఇతర ప్రాంతాలలోని పశ్చిమ కారిడార్ లో సుదూర ప్రయాణీకులకు సేవలను అందించడానికి 25 ఇ-మెట్రో ఏసీ బస్సులు ప్రవేశ పెట్టడం జరిగింది, అవి సెప్టెంబర్ 2023నుండి ప్రజలకు రవాణా సౌకర్యాన్ని అందించడం ప్రారంభించాయి.

★ మార్చి 12, 2024న, గౌరవనీయులైన ముఖ్యమంత్రి హైదరాబాద్ జంట నగరాల్లో 25 ఇ-మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల నిర్వహణను ప్రారంభించారు.

★ వీటికి అదనంగా, తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ స్థూల కాస్ట్ కాంట్రాక్ట్ ట్రాక్ట్ (GCC) పద్ధతిలో 500 సిటీ ఇ-బస్సులు మరియు 550 ఇంటర్ సిటీ ఇ-బస్సు లను తిప్పుటకు ఒప్పందం కుదుర్చుకున్నది. ఈ 500 ఇంటర్ సిటీ ఇ-బస్సుల రవాణా అక్టోబర్ 2024 నాటికి పూర్తవుతుంది.

### 18) పరిశ్రమలు మరియు సేవలు

★ ఒక ప్రాంత ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడంలో పరిశ్రమలు కీలక పాత్ర పోషిస్తాయి. ఇవి ఉద్యోగాలను సృష్టిస్తాయి, ఆవిష్కరణలను ప్రోత్సహిస్తాయి, ఉత్పాదకత మరియు పోటీతత్వాన్ని పెంచే సాంకేతిక పురోగతిని ప్రోత్సహిస్తాయి.

★ భారతదేశంలోని ఇతర ప్రముఖ పారిశ్రామిక రాష్ట్రాలతో పోల్చదగిన పారిశ్రామిక హబ్ గా రాష్ట్రాన్ని మార్చడంపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి సారించింది.

★ సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా సంస్థలు (MSMETలు), వ్యవస్థాపకత, తయారీ, ఆహార శుద్ధి, ఔషద, గనులు మరియు త్రవ్వకాలు మొదలైన కీలక రంగాలను అభివృద్ధి చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

★ ఎగుమతుల కోసం రాష్ట్ర ఉత్పత్తుల సామర్థ్యాన్ని పెంచడంపై కూడా తీవ్రంగా దృష్టి సారించింది.

### 19) పరిశ్రమలు

★ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు పారిశ్రామిక రంగ సహకారం, స్థూల రాష్ట్ర అదనపు విలువ (GSVA)లో దాదాపు 18% స్థిరంగా ఉంది మరియు 2023-24 (ముందస్తు అంచనాలు) నాటికి ఇది 18.5%కి చేరుకుంది.

★ ప్రస్తుత ధరలలో స్థూల రాష్ట్ర అదనపు విలువ (GSVA)కి ఈ రంగం నుండి 10.1% వృద్ధి చేకూరింది.

★ 2022-23 (మొదటి సవరించిన అంచనాలు)లో వృద్ధిరేటు రూ. 2,25,663 కోట్లు ఉండగా, 2023-24నాటికి (ముందస్తు అంచనాలు) రూ. 2,48,505 కోట్లకు పెరిగింది.

★ 2023-24 ఆర్థిక సంవత్సరంలో, పారిశ్రామిక రంగం దాని యొక్క ఉప రంగాలలో వైవిధ్యమైన వృద్ధిని కనబరిచింది. గనులు మరియు త్రవ్వకాల రంగాల్లో వృద్ధిరేటు 10.5% పెరిగింది. అయితే తయారీ రంగం 9.6% తక్కువ వృద్ధి రేటును నమోదు చేసింది.

★ ఇది ఉత్పత్తి సామర్థ్యం లేదా మార్కె ట్ డిమాండ్‌లో ప్రతికూల సవాళ్లను సూచిస్తుంది. విద్యుత్ , గ్యాస్ , నీటి సరఫరా మరియు ఇతర ప్రయోజనపు సేవల యొక్క ఉపరంగాల వృద్ధి 10.3%కి పెరిగింది. నిర్మాణ రంగం 10.9% వృద్ధిని నమోదు చేసి బలమైన వ్యవస్థగా నిలిచింది.

### 20) సేవలు

★ వాణిజ్యం(Trade), మరమ్మత్తులు (Repairs) మరియు అతిధ్యం (Hospitality) లాంటి రంగాల స్థూల రాష్ట్ర అదనపు విలువ (GSVA) ప్రస్తుత ధరలలో 20.81%గా నమోదైంది.

★ 2022-23లో (మొదటి సవరించిన అంచనాలు) ఈ రంగం యొక్క వాటా రూ. 2,11,711 కోట్లు ఉండగా, అది 2023-24 నాటికి రూ.2,55,771 కోట్లుకు (ముందస్తు అంచనాలు) చేరింది.

★ వాణిజ్యం (Trade), మరమ్మత్తులు (Repairs) సేవలు 21.2% వృద్ధిని సాధించాయి. 2022-23లో (మొదటి సవరించిన అంచనాలు) వాణిజ్యం మరియు మరమ్మత్తుల వాటా రూ.2,00,171 కోట్లు నుండి 2023-24లో



To order Books visit : www.targetgroups123.in

(ముందస్తు అంచనాలు) రూ.2,42,526 కోట్లకు పెరిగింది. అతిథ్యం (Hospitality) రంగం వాటా (హోటల్ లు మరియు రెస్టారెంట్లు) 2022-23లో (మొదటి సవరించిన అంచనాలు) రూ. 11,540 కోట్ల నుండి 2023-24 (ముందస్తు అంచనాలు) నాటికి రూ. 13,246 కోట్లకు చేరుకొని 14.8% వృద్ధిరేటును నమోదు చేసింది.

★ రవాణా, నిల్వ, ప్రసార మరియు కమ్యూనికేషన్ రంగం యొక్క స్థూ ల రాష్ట్ర అదనపు విలువ (GSVA) 15% పెరిగింది, 2022-23 (మొదటి సవరించిన అంచనాలు) లో రూ.89,081 కోట్లుగా ఉన్న ఈ రంగం వాటా, 2023-24 (ముందస్తు అంచనాలు) నాటికి రూ.1,02,453 కోట్లకు పెరిగింది.

★ ఇందులో రైల్వేలు, రోడ్డు రవాణా, జల రవాణా, వాయు రవాణాకు సంబంధించి న సేవలు, నిల్వ, ప్రసారం మరియు కమ్యూ నికేషన్ వంటి ఏడు ఉపవిభాగాలు ఉన్నాయి. రవాణా మరియు సేవలకు సంబంధించిన ఉప రంగంలో స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి 16.80% పెరిగింది.

★ 2022-23లో రూ.73,651 కోట్ల (మొదటి సవరించిన అంచనాలు) నుండి 2023-24 లో రూ. 86,031 కోట్లకు (ముందస్తు అంచనాలు) కు పెరిగింది.

★ ఇందులో రైల్వేలు, రోడ్డు రవాణా, మరియు వాయు రవాణా అధిక వాటాను కలిగి ఉన్నాయి.

## 21) పాలన

★ సుపరిపాలన అనేది న్యాయమైన నిర్ణయాధికారంతో కూడిన ప్రజాస్వామ్య వ్యవస్థను కలిగి ఉంటుంది.

★ ఇది చట్టంలోని నియమాలకు కట్టుబడి ఉండటం, పారదర్శకత, జవాబుదారీతనం, ప్రతిస్పందన, సమానత్వం మరియు సమర్థత మొదలగు సూత్రాలపై ఆధారపడి వృద్ధి చెందుతుంది.

★ ప్రజలు ప్రభుత్వ కార్యకలాపాల్లో పాల్గొనడాన్ని పెంపొందించడం మరియు పటిష్టమైన న్యాయ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చి వారికి భరోసా ఇవ్వడం వలన సుపరిపాలన నిర్ణయాలను ప్రభావితం చేయడానికి మరియు సామాజిక సమగ్రతను నిలబెట్టడానికి వ్యక్తులకు అవకాశం వస్తుంది.

★ దీని వలన ప్రజలకు సమాన అవకాశాలు కల్పించబడి, వివక్ష లేకుండా అట్టడుగు వర్గాలకు విస్తరిం చడం వలన సమాజ సామూహిక శ్రేయస్సు కోసం స్థిరమైన, సమ్మిళిత అభివృద్ధిని వేగంగా కొనసాగించవచ్చు.

★ ప్రజాపాలన అనేది రాష్ట్ర ప్రభుత్వం ప్రతిస్పందన మరియు పారదర్శకతను పెం పొందించడంపై దృష్టి సారించిన సమగ్ర పాలనా కార్యక్రమం.

★ ఇందులో వృద్ధులకు పెన్షన్లు, మహిళలకు ఆర్థిక సహాయం, స్కాలర్ షిప్‌లు మరియు రైతులకు రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు మరియు చేయూత పెన్షన్‌ల వంటి సామాజిక భద్రతా కార్యక్రమాలు ఉన్నాయి.

★ ఇది, ముఖ్యంగా దరఖాస్తుల ప్రక్రియను సరళీకృతం చేసి నిజమైన లబ్ధిదారులకు ప్రత్యక్ష ప్రయోజనాలను పారదర్శకతతో అందేలా జవాబుదారీతనాన్ని ప్రోత్సహిస్తుంది.

★ అంతే కాకుండా, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బలహీన వర్గాల జనాభా అవసరాలను సమర్థవంతంగా పరిష్కరించి, అసమానతలు లేని అభివృద్ధిని ప్రోత్సహించే పాలనా వ్యవస్థను ప్రోత్సహించే లక్ష్యంగా పెట్టుకుంది.

★ ప్రజాపాలన కింద అందించే ఆరు ప్రధాన హామీ పథకాలను అందుకోవడానికి ప్రభుత్వం వినియోగదారులకు, స్నేహపూర్వక మొబైల్ యాప్‌ను రూపొందించింది. ఈ పథకాలు విస్తృతమైన పౌర అవసరాలను కలిగి ఉంటాయి.

★ ప్రజాపాలన దరఖాస్తు దారులు తమ సమాచారమును సరిదిద్దడానికి/నవీకరించడానికి మరియు గృహ జ్యోతి మరియు మహాలక్ష్మి పథకాల కింద ప్రయోజనాలను పొందేందు కు రాష్ట్రంలోని అన్నిమండల పరిషత్ మరియు అభివృద్ధి(MPDO) కార్యాలయాలు, పురపాలక కార్యాలయాలు మరియు హైదరాబాద్ మహానగర పాలక సంస్థలోని సర్కిల్ ఆఫీసులలో 'ప్రజాపాలన సేవా కేంద్రాలు' (PPSKలు) ఏర్పాటు చేయబడ్డాయి.

★ రాష్ట్రవ్యాప్తంగా 956 PPSK కేం ద్రాలు ఉన్నాయి, ఇందులో గ్రామీణ ప్రాంతాల్లో 556 PPSK లు మరియు పట్టణ ప్రాంతాల్లో 400 PPSK లు ఉన్నాయి.



To order Books visit : www.targetgroups123.in

- ★ తెలంగాణలో ప్రజా వాణి అనేది సాధికారత మరియు ప్రభుత్వ జవాబుదారీతనం కోసం ఏర్పాటు చేసిన ఒక కీలక సాధనం.
- ★ ఇది నమ్మకమైన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ, పౌరులు తమ సమస్యలు వినిపించడానికి మరియు వాటి పరిష్కారానికి ఉపయోగపడుతుంది.
- ★ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలలో జాప్యం, సంతృప్తికరంగా లేని సేవలు మరియు అవినీతి లేదా నిర్లక్ష్యానికి సంబంధించిన సమస్యలు పరిష్కరించబడ్డాయి. పౌరులు
- ★ ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా ఫిర్యాదులను నమోదు చేయవచ్చు మరియు వాటిని నిర్దేశించిన కౌంటర్లలో భౌతికంగా సమర్పించవచ్చు లేదా, కొన్ని జిల్లాలలో, ఫోన్ కాల్ లు లేదా వాట్స్ యాప్ ద్వారా నిర్దిష్ట సమయంలో సమర్పించవచ్చు.
- ★ ఈ బహుళ-ఛానల్ విధానం పాలనలో ప్రజలకు పారదర్శకతను అందుబాటులో ఉంచుతుంది, పౌరులు కార్యకలాపాల్లో పాల్గొనడాన్ని ప్రోత్సహిస్తుంది. మరియు ఫిర్యాదుల పరిష్కారానికి సమర్థవంతమైన వొడంబడికను అందిస్తుంది.
- ★ ఇ-గవర్నెన్స్ కోసం డిజిటల్ టెక్నాలజీలను అవలంబించడంలో భారతదేశంలోని అగ్రగామి రాష్ట్రాలలో తెలంగాణ ఒకటిగా వేగంగా అవతరిస్తోంది.
- ★ ఎలక్ట్రానిక్స్ మరియు సమాచార సాంకేతికత మంత్రిత్వ శాఖకు (MeitY) చెందిన eTaal నుండి వచ్చిన నివేదికల ప్రకారం, ప్రతి 1,000 మందికి అత్యధిక ఇ-లావాదేవీలను చేస్తున్న రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం నిలిచింది.
- ★ రియల్ టైమ్ డిజిటల్ అథెంటికేషన్ ఆఫ్ ఐడెంటిటీ (RTDAI) అనేది ముఖ గుర్తింపు ద్వారా పెన్షన్ లబ్ధిదారులను ఎంపిక చేయడానికి తెలంగాణ ప్రభుత్వం తీసు కువచ్చిన సాంకేతిక ఆధారిత వ్యవస్థ.
- ★ ఇది పెన్షన్ దారులను వ్యక్తిగతంగా సంప్రదించకుండానే వారి గుర్తింపును సాంకేతికంగా ధృవీకరించడానికి ఉపయోగపడుతుంది.
- ★ ఈ బహుళ స్థాయి ధృవీకరణతో వ్యవస్థలోని మోసాన్ని తగ్గించి పెన్షన్ ఎంపిక ప్రక్రియను వేగవంతం చేస్తుంది. తెలంగాణ డైరెక్టరేట్ ఆఫ్ ట్రెజరీస్ అండ్ అకౌంట్స్ (DTA) యొక్క పెన్షనర్ డేటాబేస్‌లో సుమారు 2.65 లక్షల మంది పెన్షనర్లు ఉన్నారు.
- ★ వీటి యొక్క ప్రామాణీకరణ సంవత్సరానికి ఒకసారి జరుగుతుంది.
- ★ ప్రస్తుతం కొనసాగుతున్న కార్యక్రమాలు మరియు పథకాల శ్రేణి బలమైన ఆర్థిక పనితీరును ప్రతిబింబిస్తుంది.
- ★ అన్ని రంగాల అభివృద్ధి కొలమానంలో గణనీయమైన మెరుగుదలకు సూచికలు.
- ★ ఈ సమిష్టి ప్రయత్నాలవలన పౌరుల ఆకాంక్షలు నెరవేరడంతో పాటు రాష్ట్ర భవిష్యత్తు సానుకూల దృక్పథముతో ముందుకు సాగుతుంది.



To order Books visit : www.targetgroups123.in

# తెలంగాణ ఆర్థిక వ్యవస్థ - స్థూల ఆర్థిక ధోరణులు

## ప్రస్తుత ధరల వద్ద స్థూల రాష్ట్రీయ దేశీయోత్పత్తి (GSDP at Current Prices)

★ 2023-24 (PAE) ప్రకారం తెలంగాణ నామమాత్రపు GSDP - **రూ. 14.64** లక్షల కోట్లు.

★ గత సంవత్సరంతో పోల్చితే 11.96% వృద్ధిరేటును నమోదు చేసుకుంది. ఇండియాలో 9.1% వృద్ధి నమోదు చేసుకుంది.

★ అనగా తెలంగాణ, జాతీయ ఆర్థిక వ్యవస్థల మధ్య వృద్ధిరేటులో 2.8% పాయింట్ల వ్యత్యాసాన్ని సూచిస్తుంది.

★ 2022-23(FRE) ప్రకారం తెలంగాణ నామ మాత్రపు GSDP వృద్ధిరేటు 16.4% గా నమోదు. ఇది అఖిల భారత స్థాయి వృద్ధిరేటు 14.2%తో పోలిస్తే 2.2% పాయింట్ల తేడాను కలిగి ఉంది.

★ 2022-23 సం॥నికి ప్రస్తుత ధరల ప్రకారం తెలంగాణ GSDP 13.1 లక్షల కోట్లు కాగా, ఇదేకాలానికి India GDP ప్రస్తుత ధరల ప్రకారం 269.5 లక్షల కోట్లు.

★ 2023-24 సం॥నికి ప్రస్తుత ధరల ప్రకారం TG GSDP 146 లక్షల కోట్లు. ఇదే కాలానికి India GDP ప్రస్తుత ధరల ప్రకారం 293.9 లక్షల కోట్లు.

★ గత కొన్ని సంవత్సరాలుగా ఇండియా GDP లో తెలంగాణ వాటా స్థిరంగా పెరుగుతూ వస్తుంది. 2021-22లో జాతీయ GDP లో తెలంగాణ వాటా 4.80% కాగా, 2022-23లో 4.90%కు చేరుకుంది. 2023-24లో 5% నికి పెరిగింది.

### 2021-22 నుండి 2023-24 వరకు ప్రస్తుత ధరల వద్ద భారతదేశ GDP లో తెలంగాణ GSDP వాటా

**భారతదేశ GDP లో రాష్ట్ర GSDP వాటా (% లో)**

| | | | |
|---|---|---|---|
| 1. | 2021-22 (SRE) | - | 4.8% |
| 2. | 2022-23 (FRE) | - | 4.9% |
| 3. | 2023-24 (AE) | - | 5% |

### తెలంగాణ లో ప్రస్తుత ధరల ప్రకారం స్థూల దేశీయోత్పత్తి వృద్ధిరేట్లు (2014-15 - 2022-23 వరకు)

| | సంవత్సరం | తెలంగాణ |
|---|---|---|
| 1 | 2014-15 | 12.0 |
| 2 | 2015-16 | 14.2 |
| 3 | 2016-17 | 13.9 |
| 4 | 2017-18 | 13.9 |
| 5 | 2018-19 | 14.3 |
| 6 | 2019-20 | 10.8 |
| 7 | 2020-21 (TRE) | -0.7 |
| 8 | 2021-22 (SRE) | 19.2 |
| 9. | 2022-23 (FRE) | 16.4 |
| 10 | 2023-24 (AE) | 11.9 |



To order Books visit : www.targetgroups123.in

## స్థిర ధరల వద్ద స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి (GSDP at constant Prices (2011-12)

- ★ 2023-24 సం॥నికి ముందస్తు అంచనాల ప్రకారం, స్థిర ధరల వద్ద (2011-12) తెలంగాణ స్థూల రాష్ట్రీయ ఉత్పత్తి గత సం॥ (2021-22) కంటే 7.4% పెరిగింది. ఇదే కాలంలో జాతీయ వాస్తవ GDP 7.6% పెరుగుదల నమోదు చేసింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ వాస్తవ GDP 6.9% పెరిగింది. ఇది జాతీయ GDP వృద్ధి రేటు 7.0% కంటే కొద్దిగా తక్కువ.
- ★ 2023-24లో తెలంగాణ వాస్తవ GDP వృద్ధి రేటు 7.4% నికి పెరగగా జాతీయ వాస్తవ GDP వృద్ధి రేటు 7.6%నికి పెరిగింది. తెలంగాణ, మొత్తం భారతదేశపు GDP వృద్ధి రేటులో తేడా 2022-23లో 0.1% శాతం ఉండగా 2023-24లో ఇది 0.2%కు చేరింది.

### 2023-24 (AE) ప్రస్తుత ధరల ప్రకారం సాధారణ కేటగిరీ రాష్ట్రాల (GSDP) వృద్ధిరేటు

| | రాష్ట్రం | GSDP వృద్ధి (శాతం) | | రాష్ట్రం | GSDP వృద్ధి (శాతం) |
|---|---|---|---|---|---|
| 1 | తమిళనాడు | 14.2 | 2 | ఉత్తర్‌ప్రదేశ్ | 12.8 |
| **3** | **తెలంగాణ** | **11.9** | 4 | రాజస్థాన్ | 11.6 |
| 5 | హర్యానా | 11.3 | 6 | పశ్చిమబెంగాల్ | 11 |
| 7 | ఒడిశా | 10.6 | 8 | ఆంధ్రప్రదేశ్ | 10.4 |
| 9 | కర్ణాటక | 10.2 | 10 | మధ్యప్రదేశ్ | 9.4 |
| 11 | ఛత్తీస్‌ఘడ్ | 8.9 | 12 | పంజాబ్ | 8.9 |

- ★ 2023-24 (AE) సం॥ల మధ్యకాలంలో 13 సాధారణ కేటగిరీ రాష్ట్రాలలో నమోదైన స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి (తాత్కాలిక అంచనాలు) వృద్ధిరేటు పరంగా తెలంగాణ రాష్ట్రం 3వ స్థానంలో వుంది.

### 2011-12 స్థిరధరల సాధారణ కేటగిరీల రాష్ట్రాల GSDP (PE) వృద్ధిరేటు (శాతం) 2023-24 (AE)

| | రాష్ట్రం | GSDP వృద్ధి (శాతం) | | రాష్ట్రం | GSDP వృద్ధి (శాతం) |
|---|---|---|---|---|---|
| 1. | ఒడిశా | 8.5 | 2. | తమిళనాడు | 8.2 |
| 3. | ఉత్తర్‌ప్రదేశ్ | 8 | 4. | హర్యానా | 8 |
| 5. | పశ్చిమబెంగాల్ | 7.7 | 6. | రాజస్థాన్ | 7.4 |
| **7.** | **తెలంగాణ** | **7.4** | 8. | ఆంధ్రప్రదేశ్ | 7.4 |
| 9. | పంజాబ్ | 6.8 | 10. | కర్ణాటక | 6.6 |
| 11. | ఛత్తీస్‌ఘడ్ | 6.6 | 12. | మధ్యప్రదేశ్ | 6 |

- ★ బలమైన ఆర్థిక వ్యవస్థగా రూపుదిద్దుకున్న తెలంగాణ కాలక్రమేణా స్థూలజాతీయోత్పత్తి పెరుగుదలకు తోడ్పడింది.
- ★ రాష్ట్రం ఏర్పడిన తొలి సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం, స్థూల జాతీయోత్పత్తికి దాదాపు 4.1% వాటాను అందించింది.
- ★ సాధారణ హోదా రాష్ట్రాల GDP వృద్ధిరేటులో 8.5%తో ఒడిశా మొదటి స్థానం, 8.2%తో తమిళనాడు రెండవ స్థానంలో ఉండగా, 7.4% వృద్ధితో తెలంగాణ 7వ స్థానంలో కలదు.

### రాష్ట్రాదాయానికి 3 ముఖ్యమైన రంగాల ద్వారా ఆదాయం సమకూరుతుంది.

i) వ్యవసాయం & అనుబంధ రంగాలు
ii) పరిశ్రమలు (గనులు & ద్రవ్యకాలు కలుపుకొని)
iii) సేవలు

- ★ రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తికి సమకూర్చే వాటాల ఆధారంగా రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తిని కొలవడం జరుగుతుంది.



To order Books visit : www.targetgroups123.in

★ రాష్ట్ర ఏర్పాటు (2014) నుండి రాష్ట్ర GSVA కు అత్యధిక వాటాను అందిస్తున్న రంగం సేవా రంగం. తర్వాత పరిశ్రమలు & వ్యవసాయ అనుబంధ రంగాలు ఆక్రమిస్తున్నవి.

★ 2023-24 (AE) ప్రకారం తెలంగాణ (తాత్కాలిక ముందస్తు అంచనాలు)
రాష్ట్ర GSVA లో- i) సేవా రంగం వాటా - 65.7% ii) పరిశ్రమలు వాటా - 18.5%
iii) వ్యవసాయ & అనుబంధ రంగాల వాటా - 15.8%

**2015-16 నుండి 2023-24 మధ్య ప్రస్తుత ధరల ప్రకారం రాష్ట్ర, ఇండియా GSVAలో వివిధ రంగాల కూర్పు**

| సంవత్సరం | వ్యవసాయం (%) | | పరిశ్రమలు (%) | | సేవలు (%) | |
|---|---|---|---|---|---|---|
| | తెలంగాణ | భారతదేశం | తెలంగాణ | భారతదేశం | తెలంగాణ | భారతదేశం |
| 2015-16 | 14.3 | 17.7 | 23.6 | 30.0 | 62.2 | 52.3 |
| 2016-17 | 14.8 | 18.0 | 21.5 | 29.3 | 63.6 | 52.6 |
| 2017-18 | 14.9 | 18.3 | 22.2 | 29.2 | 62.9 | 52.5 |
| 2018-19 | 14.7 | 17.6 | 23.5 | 29.1 | 61.8 | 53.3 |
| 2019-20 | 18.0 | 18.3 | 20.8 | 26.9 | 61.2 | 54.8 |
| 2020-21 (TRE) | 20.1 | 20.0 | 19.7 | 26.9 | 60.1 | 53.1 |
| 2021-22 (SRE) | 18 | 18.9 | 19.8 | 28.9 | 62.2 | 52.2 |
| 2022-23 (FRE) | 17 | 18.2 | 18.8 | 27.6 | 64.2 | 54.2 |
| 2023-24 (AE) | 15.8 | 17.6 | 18.5 | 27.6 | 65.7 | 54.9 |

## 1. వ్యవసాయ రంగం & అనుబంధ రంగాలు (రూ.కోట్లలో)

| సంవత్సరం | వ్యవసాయ అనుబంధ రంగాల వాటా |
|---|---|
| 2015-16 | 75,707 |
| 2019-20 | 1,56,605 |
| 2020-21 (TRE) | 1,74,729 |
| 2021-22 (SRE) | 1,85,198 |
| 2022-23 (FRE) | 2,03,247 |
| 2023-24 (AE) | 2,11,422 |

★ 2021-22లో వ్యవసాయ, అనుబంధ రంగాల వాటా GSVA లో 18% ఉండగా, 2022-23 నాటికి స్వల్పంగా 17%నికి తగ్గింది. 2023-24 లో మరింత క్షీణించి 15.8% నికి చేరింది.

★ రాష్ట్ర GSVA లో వ్యవసాయ, అనుబంధ రంగాల వాటా 2014-15లో 16.3% ఉండగా, 2023-24 నాటికి 15.8% నికి తగ్గింది. ఇదే కాలంలో జాతీయ GVA లో వీటి వాటా 18.2% నుండి 17.6% నికి తగ్గింది.

★ తెలంగాణలో కరోనా సమయంలో, ఆ తరువాత 2022-23 సంవత్సరంలో వ్యవసాయం, అనుబంధ రంగాలు బలమైన వృద్ధి కొనసాగించాయి కానీ, 2023-24 లో క్షీణత నమోదు చేయబడింది.

★ 2022-23 లో 9.7%తో పోల్చితే 2023-24 లో ఈ రంగం కేవలం 4% పెరుగుదల చూపింది. రెండు సంవత్సరాల మధ్య 2.2% పాయింట్ల తగ్గుదల కలదు.

★ 2021-22 నుంచి 2023-24 మధ్యకాలంలో మొత్తం వృద్ధిలో వ్యవసాయ అనుబంధ రంగాల వాటా 1.2% నుంచి 0.7% నికి క్షీణించింది. దీనితో రాష్ట్రంలో వ్యవసాయాభివృద్ధి కొద్దిగా తగ్గింది.



To order Books visit : www.targetgroups123.in

★ 2021-22 నుంచి 2023-24 వరకు జాతీయ స్థాయిలో వ్యవసాయం, అనుబంధ రంగాలు 2.2% నుండి 0.8% నికి తగ్గాయి.

## 2. పరిశ్రమల రంగం

★ 2014-15 నుండి 2022-23 (PAE) వరకు తెలంగాణలో పరిశ్రమల రంగం సమకూర్చిన వాటా, భారతదేశంలో పరిశ్రమల రంగం సమకూర్చిన వాటాకంటే ఎక్కువగా వుంది.

★ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో పారిశ్రామిక రంగం చాలా శక్తివంతమైనది.

★ ఉద్యోగాల సృష్టికై, ఇతర రంగాలలో ఉత్పాదకతను పెంచడానికి పారిశ్రామికాభివృద్ధి తప్పనిసరి అని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. దీని కోసం పారిశ్రామిక రంగంలో స్థిరమైన వృద్ధిని సాధించడానికి అనేక చర్యలను తీసుకొంటుంది.

★ పారిశ్రామిక రంగంలో అనేక సంస్కరణలు చేపడుతుంది. వాటిలో TS-iPASS, వ్యవస్థాపకత కోసం T-IDEA & T-PRIDE, MSME ల కోసం అనేక చొరవలు తీసుకుంది. వాటిలో ఇండస్ట్రియల్ హెల్త్ క్లినిక్స్, TS-గ్లోబల్ లింకర్ & SAP & Sapio Analytics వంటి ప్రైవేట్ కంపెనీల భాగస్వామ్యంను తీసుకుంది.

**ప్రస్తుత ధరల వద్ద GSVAలో పారిశ్రామిక రంగం వాటా (కోట్లలో)**

| రంగం | 2015-16 | 2019-20 | 2020-21 (TRE) | 2021-22 (SRE) | 2022-23 (FRE) | 2023-24 (AE) |
|---|---|---|---|---|---|---|
| 1) తయారీ రంగం | 71,032 | 97,608 | 1,02,035 | 1,10,802 | 1,16,854 | 1,28,076 |
| 2) విద్యుత్, గ్యాస్, నీటి సరఫరా & ఇతర సేవలు | 8354 | 17,418 | 16,192 | 18,565 | 22,229 | 24,520 |
| 3) నిర్మాణ రంగం | 28,473 | 38,741 | 36,519 | 49,783 | 60,187 | 66,755 |
| 4) గనులు & ద్రవ్యకాలు | 17,128 | 27,510 | 23,182 | 24,827 | 26,393 | 29,154 |
| **GSVAలో పారిశ్రామిక రంగం వాటా** | **1,24,988** | **1,81,277** | **1,77,928** | **2,03,977** | **2,25,663** | **2,48,505** |

★ 2015-16 లో GSVAలో పారిశ్రామిక రంగం వాటా 1,24,988 కోట్లు కాగా 2023-24 (AE) నాటికి 2,48,505 కోట్లకి పెరిగింది.

## 3. సేవారంగం

★ నీతి అయోగ్ 2021-India Innovation Index ప్రకారం ఇండియాలోని ప్రధాన రాష్ట్రాలలో తెలంగాణ 2వ స్థానాన్ని ఆక్రమించింది. అంతే గాకుండా Startup India, Ministry of commerce and Industry, Government of India వారు ప్రకటించిన National Startup Awards -2022 లో T-Hub the best incubator in the ecosystem enabless categoryలో అవార్డు గెలుచుకుంది.

★ 2023-24 సంవత్సరానికి రాష్ట్ర GSVA లో సేవారంగం వాటా - 65.7%

★ 2014-15 నుండి 2022-23 (PAE) వరకు వున్న అన్ని సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్ర స్థూల విలువ జోడింపులో సేవల రంగం సమకూర్చిన వాటా, ఈ రంగం భారతదేశ స్థూల విలువ జోడింపులో సమకూర్చిన వాటా కంటే అధికం.

★ భారతదేశం, తెలంగాణ రాష్ట్రం ఈ రెండింటిలోనూ స్థూల విలువ జోడింపు/రాష్ట్ర స్థూల విలువ జోడింపులో సేవల రంగం అత్యధిక వాటాను సమకూర్చింది. దీని తర్వాత వరుసగా పరిశ్రమల రంగం, వ్యవసాయ రంగం, దాని అనుబంధ రంగాలు తమ వాటాలను సమకూర్చాయి. అందుకే ఏ ఆర్థిక వ్యవస్థలోనైనా సరే సేవల రంగం అతిముఖ్యమైనది.



To order Books visit : www.targetgroups123.in

**ప్రస్తుత ధరల వద్ద GSVA సేవారంగం వాటా (కోట్లలో)**

| సంవత్సరం | | సేవారంగం వాటా | సంవత్సరం | | సేవారంగం వాటా |
|---|---|---|---|---|---|
| 2014-15 | - | 2,86,011 | 2015-16 | - | 3,29,641 |
| 2016-17 | - | 3,81,912 | 2017-18 | - | 4,27,998 |
| 2018-19 | - | 4,80,280 | 2019-20 | - | 5,31,892 |
| 2020-21 (TRE) | - | 5,16,295 | 2021-22 (SRE) | - | 6,41,124 |
| 2022-23 (FRE) | - | 7,68,389 | 2023-24 (AE) | - | 8,80,569 |

★ 2014-15లో GSVAలో సేవారంగం వాటా రూ. 2,86,011 కోట్లు కాగా, 2023-24 (AE) నాటికి రూ. 8,80,569 కోట్లకి పెరిగింది.

**I.T. ఎగుమతులు (IT Exports) (కోట్లలో)**

| సంవత్సరం | - | IT ఎగుమతులు | సంవత్సరం | - | IT ఎగుమతులు |
|---|---|---|---|---|---|
| 2014-15 | - | 66,276 | 2015-16 | - | 75,070 |
| 2016-17 | - | 85,470 | 2017-18 | - | 93,442 |
| 2018-19 | - | 1,09,219 | 2019-20 | - | 1,28,807 |
| 2020-21 | - | 1,45,522 | 2021-22 | - | 1,83,569 కోట్లు |
| 2022-23 | - | 2,41,275 కోట్లు | | | |

★ 2014-15లో తెలంగాణ IT ఎగుమతుల విలువ రూ. 66,276 కోట్లు కాగా, 2022-23 రూ.2,41,275 కోట్లకి చేరింది. అనగా సుమారు 3 1/2 రెట్లు పెరిగాయి.

★ 2014-15 నుండి 2021-22 సం॥ల మధ్య IT ఎగుమతుల కాంపౌండ్ వార్షిక వృద్ధిరేటు 15.67% గా నమోదైంది.

★ 2021-22 & 2022-23 మధ్య IT ఎగుమతుల వృద్ధిరేటు 31.44% నమోదుకాగా, 2019-20 & 2020-21 మధ్య IT ఎగుమతుల వృద్ధిరేటు 9.36% నమోదైంది.

## రంగాల వారీ వృద్ధిరేట్లు (Sectoral Growth Rates)

**తెలంగాణ/భారతదేశంలో ప్రస్తుత ధరల ప్రకారం రంగాల వారీగా అదనపు స్థూల విలువ వృద్ధిరేటు (2014-15 నుండి 2023-24):**

| సంవత్సరం | వ్యవసాయం (%) | | పరిశ్రమలు (%) | | సేవలు (%) | |
|---|---|---|---|---|---|---|
| | తెలంగాణ | భారతదేశం | తెలంగాణ | భారతదేశం | తెలంగాణ | భారతదేశం |
| 2014-15 | -0.7 | 8.7 | 1.5 | 8.1 | 18.1 | 13.7 |
| 2015-16 | -0.5 | 6.4 | 19.8 | 9.2 | 15.3 | 10.4 |
| 2016-17 | 17.5 | 13.1 | 3.4 | 8.8 | 15.9 | 11.7 |
| 2017-18 | 13.9 | 12.4 | 16.6 | 10.5 | 12.1 | 10.9 |
| 2018-19 | 12.7 | 7.1 | 20.9 | 10.2 | 12.2 | 12.4 |
| 2019-20 | 37.0 | 10.8 | -0.6 | -1.1 | 10.7 | 9.9 |
| 2020-21 (TRE) | 11.6 | 7.5 | -4.1 | -1.6 | -2.9 | -4.7 |
| 2021-22 (SRE) | 6.0 | 10.6 | 14.6 | 25.2 | 24.2 | 18.5 |
| 2022-23 (FRE) | 9.7 | 9.4 | 10.6 | 9.1 | 19.8 | 18.3 |
| 2023-24 (AE) | 4.0 | 4.6 | 10.1 | 7.9 | 14.6 | 9.5 |



To order Books visit : www.targetgroups123.in

## స్థూల విలువ జోడింపు వృద్ధిరేటులలో రంగాల వారీ వాటా

### ప్రస్తుత ధరల వద్ద తెలంగాణ (GSVA) లో రంగాల వారీ భాగస్వామ్యం (2014-15 నుండి 2023-24 వరకు)

| | సంవత్సరం | వ్యవసాయం | పరిశ్రమలు | సేవలు |
|---|---|---|---|---|
| 1 | 2014-15 | -0.1 | 0.4 | 10.4 |
| 2 | 2015-16 | -0.1 | 4.4 | 9.4 |
| 3 | 2016-17 | 2.5 | 0.8 | 9.9 |
| 4 | 2017-18 | 2.1 | 3.6 | 7.7 |
| 5 | 2018-19 | 1.9 | 4.6 | 7.7 |
| 6 | 2019-20 | -0.1 | 5.5 | 6.7 |
| 7 | 2020-21 (TRE) | 2.4 | -0.2 | -0.9 |
| 8 | 2021-22 (SRE) | 1.2 | 3.0 | 14.4 |
| 9. | 2022-23 (FRE) | 1.8 | 2.1 | 12.4 |
| 10. | 2023-24 (AE) | 0.7 | 1.9 | 9.4 |

### ప్రస్తుత ధరల వద్ద భారతదేశం (GSVA) లో రంగాల వారీ భాగస్వామ్యం (2014-15 నుండి 2023-24 వరకు)

| | సంవత్సరం | వ్యవసాయం | పరిశ్రమలు | సేవలు |
|---|---|---|---|---|
| 1 | 2014-15 | 1.6 | 2.5 | 6.9 |
| 2 | 2015-16 | 1.2 | 2.8 | 5.4 |
| 3 | 2016-17 | 2.3 | 2.6 | 6.1 |
| 4 | 2017-18 | 2.2 | 3.1 | 5.7 |
| 5 | 2018-19 | 1.3 | 3.0 | 6.5 |
| 6 | 2019-20 | -0.3 | 1.9 | 5.3 |
| 7 | 2020-21 (TRE) | -0.4 | -2.6 | 1.4 |
| 8 | 2021-22 (SRE) | 2.2 | 6.9 | 9.6 |
| 9. | 2022-23 (FRE) | 1.8 | 2.6 | 9.6 |
| 10. | 2023-24 (AE) | 0.8 | 2.2 | 5.2 |

### ప్రస్తుత ధరల వద్ద తెలంగాణ మరియు ఇండియా తలసరి ఆదాయం (2014-15 నుండి 2023-24)

| క్ర.సం. | సంవత్సరం | తలసరి ఆదాయం (రూ॥లలో) (ప్రస్తుత ధరలలో) |
|---|---|---|
| 1 | 2014-15 | 1,24,104 |
| 2 | 2015-16 | 1,40,840 |
| 3 | 2016-17 | 1,59,395 |
| 4 | 2017-18 | 1,79,358 |
| 5 | 2018-19 | 2,09,848 |
| 6 | 2019-20 | 2,31,326 |
| 7 | 2020-21 (TRE) | 2,25,734 |
| 8 | 2021-22 (SRE) | 2,69,161 |
| 9 | 2022-23 (FRE) | 3,11,649 |
| 10 | 2023-24 (AE) | 3,47,299 |



To order Books visit : www.targetgroups123.in

★ 2022-23 (FRE) స్థిర ధరల ప్రకారం (2011-12) తలసరి ఆదాయం ఎక్కువగా ఉన్న జిల్లాలు

1. రంగారెడ్డి - 4,97,938
2. హైద్రాబాద్ - 2,64,969
3. సంగారెడ్డి - 1,87,579
4. మేడ్చల్ మల్కాజ్‌గిరి - 1,66,607

★ తక్కువ తలసరి ఆదాయం కలిగిన జిల్లాలు

1. వికారాబాద్ - 93,749
2. జగిత్యాల్ - 94,829
3. కుమ్రంభీమ్ - 95,957

## ప్రభుత్వ విత్తం

★ 2023-24లో సవరించిన అంచనాల ప్రకారం ఖర్చు చేసిన వ్యయం 2,24,625 కోట్ల రూపాయలు కాగా, 2024-25 బడ్జెట్ అంచనాల ప్రకారం మొత్తం వ్యయం 22.8% పెరిగి 2.75,891 కోట్ల రూపాయలకు పెరిగింది.

★ బడ్జెట్‌లో మూలధన వ్యయం కోసం రూ. 29,669 కోట్లు కేటాయించారు. ఇది 2023-24 (సవరించిన అంచనాల)లో అయిన మూలధన వ్యయం రూ. 24,178 కోట్ల కంటే 22.7% పెరుగుదలను సూచిస్తుంది.

★ 2023-24 (సవరించిన అంచనాలు) లో 17,81,73 కోట్ల రూపాయలు రెవెన్యూ రాబడులు రాగా, 2024-25 (బడ్జెట్ అంచనాలు)నకు అంచనా వేసిన రెవెన్యూ రాబడులు 2,05,602 కోట్ల రూపాయలకు పెరిగి, రెవెన్యూ రాబడుల్లో 15.4% గణనీయమైన పెరుగుదల నమోదుచేసింది.

★ 2023-24 (సవరించిన అంచనాలు)లో రాష్ట్రానికి పన్నుల ద్వారా వచ్చిన ఆదాయం 1,18,195 కోట్ల రూపాయలు కాగా, 2024-25 (బడ్జెట్ అంచనాల)లో 16.9% పెరిగి 1,38,228 కోట్ల రూపాయలకు పెరుగుతుందని అంచనా వేయబడింది.

★ అభయ హస్తం (ఆరు హామీలు) కార్యక్రమం కింద, రాష్ట్ర ప్రభుత్వం 2024-25 సంవత్సరానికి గాను 53,196 కోట్ల రూపాయలను కేటాయించింది.

★ 2024-25 బడ్జెట్ కేటాయింపుల్లో అధికంగా, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖకు 40,080 కోట్ల రూపాయలను కేటాయించగా, వ్యవసాయానికి 19,746 కోట్ల రూపాయలు, నీటి పారుదల రంగానికి 28,024 కోట్ల రూపాయలు కేటాయించారు.

★ 2024-25 బడ్జెట్‌లో 21,389 కోట్ల రూపాయలను విద్యకు కేటాయించగా, ఆరోగ్య రంగానికి 11,500 కోట్ల రూపాయలు కేటాయించారు.

★ 2024-25 బడ్జెట్‌లో 21,874 కోట్ల రూపాయలు షెడ్యూల్డ్ కులాల సంక్షేమానికి, షెడ్యూల్డ్ తెగల సంక్షేమానికి 13,313 కోట్ల రూపాయలు, వెనకబడిన తరగతుల సంక్షేమానికి 8,000 కోట్ల రూపాయలు మరియు అల్ప సంఖ్యాక వర్గాలకు 2,262 కోట్ల రూపాయలు కేటాయించారు.



To order Books visit : www.targetgroups123.in

# వ్యవసాయం మరియు అనుబంధ రంగాలు

**స్థూల ధోరణులు**

★ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయ రంగం యొక్క సహకారం GSVA లో దాదాపు 16-17% వద్ద స్థిరంగా ఉంది.

★ ప్రస్తుత ధరల వద్ద తెలంగాణ స్థూల రాష్ట్ర విలువ జోడింపు (GSVA) కు వ్యవసాయ రంగ సహకారం 2022-23 (FRE) లో 17.0 శాతం నుండి 2023-24 (AE) లో 15.8 శాతానికి 1.2% తగ్గింది.

★ ప్రస్తుత ధరల వద్ద తెలంగాణ స్థూల రాష్ట్ర విలువ జోడింపు (GSVA) కు పంటల రంగం సహకారం 2022-23 (FRE)లో 8.5 శాతం నుండి 2023-24 (AE) లో 7.5 శాతానికి 1.0 శాతం తగ్గింది.

★ ప్రస్తుత ధరల వద్ద రాష్ట్రంలో వ్యవసాయ రంగం GSVA 4 శాతం పెరిగి, 2022-23 (FRE) లో ప్రస్తుత ధరల వద్ద తెలంగాణలో వ్యవసాయ రంగం GSVA 4% పెరిగి, 2022-23 (FRE) లో రూ. 2,03,247 కోట్ల నుండి 2023-24 (AE) లో రూ. 2,11,422 కోట్లకు చేరుకుంది.

★ తెలంగాణలో పంటల రంగం GSVA ప్రస్తుత ధరల వద్ద 0.8% తగ్గి, 2022-23 (FRE) లో రూ. 1,01,279 కోట్ల నుండి 2023-24 (AE) లో రూ. 1,00,481 కోట్లకు తగ్గింది.

**2014-15 నుండి 2023-24 (AE) ప్రస్తుత ధరల ప్రకారం రాష్ట్ర GSVAలో వివిధ రంగాల వాటా (శాతంలో)**

| సంవత్సరం | వ్యవసాయ రంగం | పరిశ్రమలు | సేవారంగం |
|---|---|---|---|
| 2014-15 | 16.32% | 22.37% | 61.13% |
| 2015-16 | 14.28% | 23.57% | 62.16% |
| 2016-17 | 14.83% | 21.54% | 63.63% |
| 2017-18 | 14.91% | 22.17% | 62.92% |
| 2018-19 | 14.71% | 23.47% | 61.82% |
| 2019-20 | 17.97% | 20.80% | 61.24% |
| 2020-21 | 19.94% | 19.53% | 60.53% |
| 2021-22 (SRE) | 18.0% | 19.8% | 62.2% |
| 2022-23 (FRE) | 17% | 18.8% | 64.2% |
| 2023-24 (AE) | 15.8% | 18.5% | 65.7% |

**ప్రస్తుత ధరల ప్రకారం 2022-23 & 2023-24 మధ్య GSVA కి వ్యవసాయం & అనుబంధ కార్యకాలాపాల సహకారం:**

★ GSVA పంటల వాటా 49.8% నుండి 47.5%కి, అనగా 2.3% క్షీణతను సూచిస్తుంది. అనుకూల వాతావరణం వల్ల ఈ క్షీణత సంభవించింది.

★ దీనిని విరుద్ధంగా ఇదే కాలంలో పశుసంపద వాటా 44.7% నుండి 46.8% కి పెరిగింది. అనగా 2.1% పెరుగుదల దీనికి గల కారణం మెరుగైన వ్యవసాయ పద్ధతులు & అధిక డిమాండ్.

★ అటవీ సంపద వాటా 2.2% వద్ద స్థిరంగా ఉంది. ఈ రంగంలో స్థిరమైన కార్యాచరణను సూచిస్తుంది.

★ ఫిషింగ్ & ఆక్వాకల్చర్ 3.3% నుండి 3.5% కి స్వల్పంగా పెరిగింది.



To order Books visit : www.targetgroups123.in

**2014-15 నుండి 2023-24 (AE) ప్రస్తుత ధరల ప్రకారం రాష్ట్ర GSVAలో వ్యవసాయ అనుబంధ రంగాల వాటా (శాతంలో)**

| సంవత్సరం | పంటలు | పశుపోషణ | అడవులు | మత్స్య ఉత్పత్తులు |
|---|---|---|---|---|
| 2014-15 | 54.79% | 38.47% | 3.24% | 3.51% |
| 2015-16 | 48.62% | 44.9% | 3.30% | 3.50% |
| 2016-17 | 48.92% | 44.75% | 3.78% | 2.56% |
| 2017-18 | 46.81% | 45.96% | 3.63% | 3.60% |
| 2018-19 | 42.32% | 50.32% | 3.83% | 3.54% |
| 2019-20 | 50.36% | 43.96% | 2.68% | 3.00% |
| 2020-21 | 48.44% | 44.98% | 3.61% | 2.96% |
| 2021-22 (SRE) | 44.89% | 48.08% | 4.00% | 3.02% |
| 2022-23 (FRE) | 49.8% | 44.7% | 2.2% | 3.3% |
| 2023-24 (AE) | 47.5% | 46.8% | 2.2% | 3.5% |

**2015-16 నుండి 2023-24 (AE) మధ్య ప్రస్తుత ధరల ప్రకారం వ్యవసాయ అనుబంధ రంగాల వృద్ధి రేట్లు (శాతంలో)**

| సంవత్సరం | పంటలు | పశుపోషణ | అడవులు | మత్స్య ఉత్పత్తులు |
|---|---|---|---|---|
| 2015-16 | -6.4% | 5.9% | 0.0% | 0.0% |
| 2016-17 | 8.9% | 8.0% | 1.1% | -0.5% |
| 2017-18 | 4.4% | 7.6% | 0.4% | 1.6% |
| 2018-19 | 0.9% | 10.8% | 0.7% | 0.4% |
| 2019-20 | 26.7% | 9.9% | -0.2% | 0.6% |
| 2020-21 | 4.5% | 7.0% | 1.4% | 0.4% |
| 2021-22 (SRE) | 0.8% | 7.8% | 0.8% | 0.4% |
| 2022-23 (FRE) | 7.89% | 2.35% | -0.93% | 0.44% |
| 2023-24 (AE) | -0.39% | 3.99% | 0.07% | 0.36% |

నోట్ :
PE → ముందస్తు అంచనాలు FRE → మొదటి సవరించిన అంచనాలు
SRE → రెండవ సవరించిన అంచనాలు TRE → మూడవ సవరించిన అంచనాలు
(CAGR-Compound Annual Growth Rate)

**2022-23 మరియు 2023-24 మధ్య మొత్తం వ్యవసాయ రంగ వృద్ధికి సహకార రంగాల వృద్ధిరేటు సహకారం (ప్రస్తుత ధరల ప్రకారం) :**

★ 2022-23 (FRE) & 2023-24 (AE) ఆర్థిక సంవత్సరాల మధ్య మొత్తం వ్యవసాయ రంగ వృద్ధికి పంటల రంగం సహకారం 7.89% నుండి -0.39% కి గణనీయమైన క్షీణతను చవి చూసింది.

★ అయితే పశు సంపద 2.35% నుండి 3.99% కి పెరిగింది. ఇది పశువుల పెంపకంలో వృద్ధిని సూచిస్తుంది.

★ అటవీ సంపద -0.93% నుండి 0.07% కి కొద్దిగా మెరుగుపడింది & ఫిషింగ్ & అక్వాకల్చర్ ఇదే కాలంలో 0.44% నుండి 0.36% కి తగ్గింది.

★ ఈ మొత్తం క్షీణతకు ప్రధానంగా పశు సంపదలో సానుకూల వృద్ధి ఉన్నప్పటికి పంట ఉత్పత్తిలో గణనీయమైన తగ్గుదల ఏర్పడింది.



To order Books visit : www.targetgroups123.in

# మత్స్య, పశుపోషణ రంగం

**ఆర్థిక సర్వే 2024 ప్రకారం మత్స్య రంగం**

- ★ రాష్ట్రంలో మత్స్య ప్రాథమిక సహకార సంఘాల (Fishermen Cooperative) సంఖ్య - **5,856**
- ★ రాష్ట్రంలో మత్స్య ప్రాథమిక సహకార సంఘాల (Fishermen Cooperative) సభ్యుల సంఖ్య - **4,10,053**

**చేపలు మరియు రొయ్యల ఉత్పత్తి (Production of Prawns & Fishes)**

- ★ 2022-23 సం॥లో రాష్ట్రంలో ఇన్‌లాండ్ చేపల ఉత్పత్తి 4,24,327 టన్నులు కాగా, మంచినీటి రొయ్యల ఉత్పత్తి 14,142 టన్నులు.
- ★ 2023-24 సం॥లో ఇన్‌లాండ్ చేపల ఉత్పత్తి 3.58% పెరిగి 4,39,513 లో టన్నులకు చేరింది. మంచినీటి రొయ్యల ఉత్పత్తి 16.90% పెరిగి, 16,532 టన్నులకు చేరింది.

**20వ పశుగణన నివేదిక ప్రకారం పశుపోషణ రంగంలో రాష్ట్ర ప్రత్యేకతలు**

- ★ 2012-19 వరకు రాష్ట్రంలో పశుసంపద 26.7 మిలియన్ల నుంచి 32.6 మిలియన్లకు అంటే 22.09 శాతానికి పెరిగింది.
- ★ పశుసంపద పెరుగుదలలో ప్రధాన రాష్ట్రాలలో తెలంగాణ రెండవ స్థానంలో నిలిచింది. (మొదటి స్థానంలో పశ్చిమ బెంగాల్)
- ★ 2019 పశుగణన ప్రకారం సంఖ్యపరంగా రాష్ట్ర స్థానం - **8**. (మొదటి స్థానం ఉత్తర్‌ప్రదేశ్)

| Type of Animals | India | Telangana | % of Contribution to India |
|---|---|---|---|
| Cattle | 1,925.23 | 42.31 | 2.2 |
| Buffalo | 1,098.52 | 42.26 | 3.85 |
| Sheep | 742.61 | 190.63 | 25.67 |
| Goat | 1,488.85 | 49.35 | 3.31 |
| Pig | 90.55 | 1.78 | 1.97 |
| Horses & Ponies | 3.42 | 0.04 | 1.13 |
| Mule | 0.84 | 0 | 0.11 |
| Donkey | 1.24 | 0.02 | 1.64 |
| Camel | 2.52 | 0 | 0.03 |
| **Total Livestock** | **5,358.22** | **326.39** | **6.09** |
| Backyard poultry | 3,170.73 | 175.44 | 5.53 |
| Commercial Poultry | 5,347.37 | 624.55 | 11.68 |
| **Total Poultry** | **8,518.10** | **799.99** | **9.39** |

## తెలంగాణ ఆర్థిక సర్వే వ్యవసాయ అనుబంధ రంగాలు - 2024

- ★ ప్రస్తుత ధరల ప్రకారం రాష్ట్ర GSVA కి ఈ రంగం యొక్క సహకారం 2022-23 (FRE) లో 90,857 కోట్ల నుండి 2023-24 (AE) లో 98,961 కోట్లకు పెరిగింది.
- ★ తెలంగాణ ప్రభుత్వం పశుసంవర్ధక అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపడుతోంది.
- ★ మొత్తం RKVY ద్వారా 94.7 కోట్ల వ్యయంతో 19,674.5 హెక్టార్లను కవర్ చేసింది. దీనిలో రాష్ట్రంలో మొత్తం ఘనకృత వర్షం ఉత్పత్తి 37 లక్షల డోస్‌లకు చేరుకుంది.
- ★ రాష్ట్రీయ గోకుల్ మిషన్ క్రింద 4.50 కోట్లు వ్యయంతో కోడంగల్‌లో కృత్రిమ గర్భధారణ శిక్షణ సంస్థ (SAITI-State Artificial Insemination Training Institute) ను ఏర్పాటు చేసారు.
- ★ 2022-23 లీటర్‌కు రూ. 4/- పాల ప్రోత్సాహక పథకం క్రింద ఎలాంటి నిధులు విడుదల కాలేదు.
- ★ 2024 ఏప్రిల్ నుండి పాడి రైతులకు చెల్లింపుల పున:ప్రారంభానికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది.
- ★ రైతులు & పాలుపోసే వారి యొక్క E-Laabh డేటా వివరాలను అప్‌డేట్ చేయాలని నేషనల్ ఇధర్మేటిక్స్ సెంటర్, తెలంగాణ సెంటర్, BRKR భవన్, హైద్రాబాద్ డైరెక్టర్ ఆదేశించారు.



To order Books visit : www.targetgroups123.in

- ★ 2017 నుండి IT ఆధారిత మొబైల్ వెటర్నరీ క్లినిక్ ద్వారా రైతుల ఇంటివద్దకే వెటర్నరీ సేవలు అందించబడ్డాయి.
- ★ 2024 ఏప్రిల్ నాటికి 39,10,853 కేసుకు చికిత్స అందించబడ్డాయి. సగటున రోజుకు 937 కేసులు & ఒక్కో వాహనం రోజుకు 9.4 ట్రిపులు తిరుగును.
- ★ RKVY క్రింద 75 కోట్లు వ్యయంతో కొత్త వ్యాక్సిన్ ఉత్పత్తి యూనిట్‌ను మామిడిపల్లిలో ఏర్పాటు చేస్తున్నారు. ఇక్కడ సంవత్సరానికి 10 లక్షల డోస్‌లు ఉత్పత్తి చేయబడును.
- ★ కొత్తగా ఏర్పాటైన జిల్లాల్లో 25 ఏరియా వెటర్నరీ హాస్పిటల్‌ను జిల్లా వెటర్నరీ హస్పిటల్‌గా, 63 సబ్ సెంటర్లను ప్రైమరీ వెటర్నరీ సెంటర్‌లుగా అప్‌గ్రేడ్ చేసేందకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.
- ★ 22 కోట్ల వ్యయంతో కామ్‌సాన్‌పల్లి (Kamsanpally) లో ఘనీకృత వీర్యోత్పత్తి కేంద్రంను ఏర్పాటు చేస్తున్నారు.
- ★ మొత్తం పందుల పెంపకం బలహీన వర్గాల గుత్తాధిపత్యంలో కలదు.
- ★ ఈ విధంగా పశుసంవర్ధక రంగం సామాజిక-ఆర్థిక మార్పులకు శక్తివంతమైన సాధనంగా మారింది & రాష్ట్రంలో గ్రామీణాభివృద్ధి, పేదరిక నిర్మూలన కార్యక్రమాలలో కీలకమైన ప్రాధాన్యత అంశంగా మారింది.
- ★ 2022-23 సం॥నికి తలసరి గుడ్ల లభ్యత 392 కాగా, మాంసం తలసరి లభ్యత - 23.97 కేజీ.
- ★ ఇటీవలి అధ్యయనల ప్రకారం, భారతదేశంలో వ్యవసాయ కుటుంబాల మొత్తం ఆదాయంలో పశు సంపద వాటా 2002-03లో 4% నుండి 2018-19 నాటికి 16%నికి పెరిగింది.
- ★ గ్రామీణ & సెమీ - అర్బన్ ప్రాంతాలకు అత్యంత సంభావ్య & ఆదాయాన్ని అందించే రంగాలలో పశు సంపర్ధక రంగం ఒకటిగా అభివృద్ధి చెందుతోంది. 2012 నుండి 2019 మధ్య రాష్ట్రంలో పశువుల జనాభా 26.7 మిలియన్ల నుండి 32.6 మిలియన్లకు పెరిగింది. అనగా 22.09% వృద్ధి సాధించింది.
- ★ చిన్న, సన్నకారు రైతులు & భూమిలేని పేదలు మొత్తం పాల ఉత్పత్తిలో 62% వాటా కలిగి ఉన్నారు & రాష్ట్రంలో 70% పశు సంపదను కలిగి ఉన్నారు. పశు సంవర్ధక రంగంలో నిమగ్నమైన శ్రామిక శక్తిలో మహిళలు 69% ఉన్నారు.
- ★ అదే విధంగా, గ్రామీణ గొర్రెల కాపరులు 90% గొర్రెల జనాభాను కలిగి ఉన్నారు.

## ఉద్యానవన రంగం

వ్యవసాయరంగంలో ఉద్యానవనాలు ఒక ప్రధానమైన ఉపరంగం. ఉద్యాన విభాగం నైపుణ్యం లేని, పాక్షిక నైపుణ్యం గల గ్రామీణ పేదలకు ఉపాధి కల్పిస్తుంది. వ్యవసాయ రంగ చోదక శక్తులలో ఉద్యాన పంటల సాగు ఒకటి. రాష్ట్రం పలురకాల తోట పంటల సాగుకు అనుకూలమైన శీతోష్ణస్థితి పరిస్థితులను కలిగి ఉంది. రాష్ట్రంలో ఉద్యానవన పంటల సాగు విస్తీర్ణం 2022-23 సం॥లో **12.12** లక్షల ఎకరాలు కాగా, దీని ఉత్పత్తి **53.06** లక్షల మెట్రిక్ టన్నులు. రాష్ట్రంలోని ప్రధాన ఉద్యానపంటలు - మామిడి, తీపినారింజ, జామ, యాసిడ్‌లైమ్, దానిమ్మ, టమాటా, బెండకాయ, ఆయిల్‌పామ్, జీడిపప్పు, మిరపకాయలు & పసుపు.

**తెలంగాణలో ప్రధాన ఉద్యాన పంటల విస్తీర్ణం(లక్షల ఎకరాలు), ఉత్పత్తి(లక్షల మెట్రిక్ టన్నులలో)**

| పంటలు | విస్తీర్ణం | ఉత్పత్తి |
|---|---|---|
| 1. పండ్లు | 4.44 | 23.33 |
| 2. కూరగాయలు | 1.35 | 14.64 |
| 3. మసాలా దినుసులు | 3.44 | 7.74 |
| 4. తోట పంటలు, ఇతరాలు | 2.8 | 5.58 |
| 5. పువ్వులు | 0.09 | 0.72 |
| 6. ఔషధ మరియు ఆరోమాటిక్ పంటలు | 0.005 | 0.05 |
| **మొత్తం 12.12** | | **53.06** |



To order Books visit : www.targetgroups123.in

## రాష్ట్రంలో తోటల పెంపకం విస్తీర్ణం, ఉత్పాదకతను పెంచడం కోసం ప్రభుత్వ చర్యలు

**1. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (Centre of Excellence)**

1) సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (కూరగాయలు & పూలు) - **జీడిమెట్ల (మేడ్చల్ జిల్లా)**

2) సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (పండ్లు) - **ములుగు (సిద్దిపేట జిల్లా)**

★ ములుగు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను **ఇండో-ఇజ్రాయెల్** ప్రాజెక్టుగా ఏర్పాటు చేయడం జరిగింది.

**2. తెలంగాణ ఉద్యాన పంటల అభివృద్ధి సంస్థ లిమిటెడ్ (TGHDC - Telangana Horticulture Development Corporation Limited)**

★ మంచి నాణ్యతతో కూడిన ఉద్యాన పంటలు, వాటి ఉత్పత్తుల సేకరణ, నిల్వ, ప్రాసెసింగ్ మరియు మార్కెటింగ్‌లను ప్రోత్సహించడం కోసం దీనిని ఏర్పాటు చేయడం జరిగింది.

★ ఈ సంస్థ సూక్ష్మసాగునీటి సేద్యం, ఆధునిక యంత్రాలు మొదలగు నీటి పొదుపు పద్ధతుల అమలుకు వీలు కల్పిస్తుంది.

★ ఉద్యాన పంటల ఉత్పత్తులను **'కాకతీయ ఫుడ్స్'** అనే బ్రాండ్‌నేమ్‌తో మార్కెటింగ్ చేస్తుంది.

**3. పసుపు పార్క్ (Turmeric Spice Park)**

★ నిజామాబాద్ జిల్లా వేల్పూర్ మండలం **పడ్గల్** గ్రామంలో 10 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేశారు.

## ఆయిల్‌పామ్ ఉత్పత్తి (Oil Palm Production)

★ సం॥నికి దాదాపు 100 లక్షల మెట్రిక్ టన్నుల డిమాండ్‌తో అతిపెద్ద పామాయిల్ వినియోగదారులలో ఒకటైన భారతదేశం ప్రస్తుతం 11.37 ల॥ఎ॥ Oil Palm ను పండిస్తోంది.



★ ఏటా 3.91 లక్షల మెట్రిక్ టన్నుల ముడి పామాయిల్‌ను ఉత్పత్తి చేస్తోంది.

★ ఇండియా స్వయం సమృద్ధి సాధించాలంటే 70 ల॥ఎ॥ల్లో Oil Palm సాగు అవసరమని అంచనా.

★ 2021-22 నాటికి తెలంగాణలో కేవలం 476,324 ల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు 4 జిల్లాలకే పరిమితమైంది అవి : ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ & సూర్యాపేట్

★ National Mission on Edible Oil - Oil Palm (NMEO-OP) 2021-22లో ప్రారంభించబడంతో ఈ కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించింది. (హైదరాబాద్, మేడ్చల్ మినహా)

★ 2023-24 నాటికి తెలంగాణలో ఆయిల్ ఫామ్ సాగు దాదాపు 2.03 లక్షల ఎకరాలకు చేరుకుంది.

★ 2021-22 నుండి 2023-24 వరకు NMEO-OP క్రింద 1,56,927 ఎకరాలు సాగు అయింది.

★ 2024-25 లో NMEO-OP క్రింద 1 లక్ష ఎకరాల్లో పంటల వైవిధ్యీకరణ ద్వారా Oil Palm సాగును విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. (348.81 కోట్లు కేటాయింపు)

★ 2024-25 నుండి 2028-29 వరకు ప్రతిపాదిత కార్యాచరణ ప్రణాళిక ప్రకారం 1279.53 కోట్ల వ్యయంతో 3.50 లక్ష ఎకరాల్లో సాగుచేయాలనేది లక్ష్యం.

★ రైతుల ఆదాయం పెంపు చర్యలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ ఉత్పత్తికి తగు చర్యలను తీసుకుంది.

★ ఒక ఎకరం విస్తీర్ణంలో ఆయిల్ పామ్‌ను సాగు చేయడం ద్వారా 7 లక్షల కంటే అధికంగా ఆదాయం పొందవచ్చు.



To order Books visit : www.targetgroups123.in

★ తెలంగాణ రాష్ట్ర సహకార నూనెగింజల పెంపకందార్ల సమాఖ్య లిమిటెడ్ వారు **అశ్వరావుపేట**లో కేంద్రీకృత నర్సరీని ఏర్పాటు చేయడంతో పాటు రైతులకు దిగుమతి చేయబడిన ఆయిల్ పామ్ మొక్కలను అందిస్తుంది.

★ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం **అప్పారావుపేట**లో మలేషియా సాంకేతిక పరిజ్ఞానంతో నూతన ఆయిల్‌పామ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేయడం జరిగింది.

★ ప్రస్తుతం తెలంగాణలో 31 జిల్లాలో 14 ఆయిల్ ప్రాసెసింగ్ యూనిట్స్ పనిచేస్తున్నాయి. రూ. 2.67 కోట్ల ఆయిల్ ఫామ్ మొక్కలను పెంచే సామర్థ్యంతో 43 నర్సరీలను ఏర్పాటు చేయడం జరిగింది. రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగు మరియు ప్రాసెసింగ్ వంటి వాటిని ఆయిల్ ఫామ్ ఉత్పత్తి ప్రాసెసింగ్ నియంత్రణ చట్టం-1993 ద్వారా నియంత్రించడం జరుగుతుంది.

★ 2023-24 నాటికి తెలంగాణ ఆయిల్ ఫామ్ సాగు దాదాపు 2.03 లక్షల ఎకరాలకు చేరుకుంది.

★ 2021-22 నుండి 2023-24 వరకు NMEO-OP క్రింద 1,56,927 ఎకరాలు సాగు అయింది.

★ **ఆయిల్‌పామ్ పండించే రైతులకు తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకాలు :**

  ★ మొదటి సంవత్సరం - 26,000 సబ్సిడీ / ఎకరాకు.

  ★ 2, 3, 4వ సంవత్సరం - 5,000 పంట పెట్టుబడి ప్రోత్సాహకం / ఎకరాకు.

## తెలంగాణలో భూ కమతాల పరిమాణం (Land Holding in Telangana)

★ రాష్ట్రంలో మొత్తం భూ కమతాల సంఖ్య : **70.60** లక్షలు

★ రాష్ట్రంలో భూకమతాల విస్తీర్ణం : **63.12 లక్షల హెక్టార్లు**

★ దేశంలో భూ కమతాల సంఖ్యాపరంగా రాష్ట్రం యొక్క స్థానం : **10వ**

★ తెలంగాణ రాష్ట్ర సగటు భూకమతం : **0.89** హె॥

★ దీనిని భూకమతాల క్రింద ఉన్న మొత్తంభూమి వైశాల్యంను మొత్తం కమతాల సంఖ్యచే బాగిస్తే 'భూకమతం సగటు" తెలుస్తుంది.

$$\text{భూకమతం సగటు} = \frac{\text{మొత్తం కమతాల భూవైశాల్యం}}{\text{మొత్తం కమతాల సంఖ్య}}$$

**రాష్ట్ర సగటు కమత పరిమాణం (హెక్టార్లలో)**

| సంవత్సరం | సగటు కమత పరిమాణం | సంవత్సరం | సగటు కమత పరిమాణం |
|---|---|---|---|
| 1970-71 | 3.09 | 1980-81 | 2.23 |
| 1990-91 | 1.75 | 2000-01 | 1.37 |
| 2010-11 | 1.12 | 2015-16 | 1.00 |
| 2021-22 | 0.89 | | |



To order Books visit : www.targetgroups123.in

# పరిశ్రమలు మరియు సేవలు

**TG-iPASS (2023-24)**

| క్ర.సం. | అంశం | సంఖ్య |
|---|---|---|
| 1 | మొత్తం అనుమతి పొందిన యూనిట్స్ | 2,677 |
| 2 | ప్రతిపాదిత పెట్టుబడి | 28,126 కోట్లు |
| 3 | ఉపాధి సృష్టి | 84,929 |
| 4 | పనిచేస్తున్న యూనిట్స్ | 1348 |
| 5 | పనిచేస్తున్న యూనిట్స్‌కి పెట్టుబడి | 5664.75 కోట్లు |
| 6 | పనిచేస్తున్న యూనిట్లలో ఉపాధి | 35,502 |

**ఆధారం :** ఆర్థిక సర్వే-2024

- ★ ఆర్థిక సర్వే-2024 (2023-24) TG-iPASS ద్వారా అనుమతిపొందిన యూనిట్లు 2677, పెట్టుబడి 28126 కోట్లు, 84929 మందికి ఉపాధి లభించింది.
- ★ భారత ప్రభుత్వ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఇనిషియేటివ్ క్రింద దీనిని ఉత్తమ పద్ధతులలో ఒకటిగా గుర్తించింది.

**Approvals, Investment & Employment Generated Under TG-iPASS**

| క్ర.సం. | సంవత్సరం | అనుమతిపొందిన యూనిట్స్ | పెట్టుబడులు (కోట్లలో) | ఉపాధి సృష్టి |
|---|---|---|---|---|
| 1. | 2014-15 | 174 | 1,805.80 | 5,051 |
| 2. | 2015-16 | 1,526 | 28,954.60 | 94,196 |
| 3. | 2016-17 | 1,697 | 33,493.25 | 95,062 |
| 4. | 2017-18 | 2,789 | 57,661.01 | 2,73,362 |
| 5. | 2018-19 | 2,779 | 34,294.65 | 5,99,504 |
| 6. | 2019-20 | 3,009 | 40,077.38 | 3,14,986 |
| 7. | 2020-21 | 3,386 | 16,048.62 | 1,62,630 |
| 8. | 2021-22 | 4,036 | 18,160.53 | 99,928 |
| 9. | 2022-23 | 3,135 | 26,938.02 | 1,01,354 |
| 10. | 2023-24 | 2,693 | 29,138.97 | 85,232 |
| | **మొత్తం** | **25,224** | **2,85,572.83** | **18,31,305** |

**Source :** Telangana State at a Glance - 2024

**TG-iPASS ద్వారా 2015 నుండి 2023 జనవరి వరకు తయారీ రంగంలో పరిశ్రమల పరిమాణం ఆధారంగా అనుమతులు పొందిన పరిశ్రమలు, పెట్టుబడి, ఉపాధి వివరాలు (%) :**

| క్ర.సం. | పరిశ్రమ రకం | అనుమతులు పొందిన పరిశ్రమలు | పెట్టుబడి | ఉపాధి |
|---|---|---|---|---|
| 1. | సూక్ష్మ పరిశ్రమలు | 65.4% | 3.2% | 17.4% |
| 2. | చిన్నతరహా పరిశ్రమలు | 27.9% | 10.4% | 21.0% |
| 3. | మధ్యతరహా పరిశ్రమలు | 2.7% | 7.3% | 6.9% |
| 4. | పెద్ద పరిశ్రమలు | 3.0% | 19.9% | 11.2% |
| 5. | మెగా పరిశ్రమలు | 1.0% | 59.3% | 41.8% |



To order Books visit : www.targetgroups123.in

- ★ రాష్ట్రంలో TG-iPASS క్రింద స్థాపించబడిన పరిశ్రమలు అధికంగా గల జిల్లాలు :-
  1) మేడ్చల్-మల్కాజ్‌గిరి (21.20%) 2) సంగారెడ్డి (8.01%) 3) రంగారెడ్డి(7.54%)
- ★ రాష్ట్రంలో TG-iPASS ద్వారా పెట్టుబడి అధికంగా గల జిల్లాలు :-
  1) రంగారెడ్డి (32.15%) 2) నల్లగొండ (11.17%) 3) భద్రాద్రి కొత్తగూడెం (9.05%)
- ★ రాష్ట్రంలో TG-iPASS ద్వారా ఉపాధి కల్పన అధికంగా గల జిల్లాలు :-
  1) రంగారెడ్డి (56.66%) 2) వరంగల్ (11.12%) 3) సంగారెడ్డి (8.04%)
- ★ పారిశ్రామిక విప్లవం 16వ శతాబ్దంలో సంభవించింది. అప్పటి నుండి ప్రపంచవ్యాప్తంగా పారిశ్రామిక రంగం ఆర్థిక వృద్ధిని పెంచడంతో పాటు, కార్మిక ఉత్పాదకత పెరుగుదలకు దోహదం చేసింది.
- ★ తెలంగాణలో కూడా పారిశ్రామిక రంగం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో, ఉపాధి అవకాశాలను కల్పించడంలో ప్రధానపాత్ర పోషిస్తుంది.
- ★ పారిశ్రామిక రంగం 2019-20 సం॥లో రాష్ట్రంలోని శ్రామిక జనాభాలో 18.23% జనాభాకు ఉపాధి కల్పిస్తుంది.
- ★ 2022-23 (FRE) సంవత్సరానికి మొత్తం GSVA ప్రస్తుత ధరల ప్రకారంలో పారిశ్రామిక రంగం వాటా (గనులు & త్రవ్వకాలు కలుపుకోని) రూ. 2,25,663 కోట్లు. ఇది 2023-24(AE) కి 2,48,505 కోట్లకు చేరింది. అనగా 10.1% వృద్ధిరేటును కనబరిచింది. రాష్ట్ర GSVAలో 18.96%గా కలదు. (GSVA-Gross State Value Added)
- ★ 2023-24 సం॥నికి రాష్ట్రంలో పారిశ్రామిక రంగం యొక్క GSVA 18.54%గా నమోదు అయ్యింది.

**2023-24 (AE) (ప్రస్తుత ధరల ప్రకారం) సం॥నికి పారిశ్రామిక GSVA లో ఉపరంగాల వాటా:-**

| క్ర.సం. | ఉపరంగం | 2023-24 లో వాటా(కోట్లలో) | 2023-24లో శాతం | 2022-23లో శాతం |
|---|---|---|---|---|
| 1. | తయారీ రంగం | 1,28,076 | 51.54% | 51.78% |
| 2. | నిర్మాణ రంగం | 66,755 | 26.86% | 26.67% |
| 3. | గనులు & త్రవ్వకాలు | 29,154 | 11.73% | 11.70% |
| 4. | విద్యుత్ & యుటిలిటీ | 24,520 | 9.87% | 9.85% |

- ★ పారిశ్రామిక రంగం యొక్క మొత్తం GSVA లో 51.5% వాటా తయారీ రంగం ఆక్రమిస్తుంది. మిగిలిన వాటాను నిర్మాణరంగం, గనులు & త్రవ్వకాలు & విద్యుత్ రంగాలు ఆక్రమిస్తున్నాయి.

**2023-24 మధ్య ఉపరంగాల వారీగా నమోదైన వృద్ధిరేటు**

| క్ర.సం. | ఉపరంగం | వృద్ధిరేటు | వృద్ధిరేటు స్థానం |
|---|---|---|---|
| 1. | నిర్మాణ రంగం | 10.9% | 1 |
| 2. | గనులు & త్రవ్వకాలు | 10.5% | 2 |
| 3. | విద్యుత్, గ్యాస్ & నీటి సరఫరా | 10.3% | 3 |
| 4. | తయారీ రంగం | 9.6% | 4 |

- ★ మొత్తం 4 ఉప రంగాలలో నిర్మాణ రంగంలో అత్యధిక వృద్ధిరేటు నమోదైంది. కాగా తయారీరంగంలో తక్కువ వృద్ధిరేటు నమోదైంది.

**ఉపాధి భాగస్వామ్యం (Employment Contribution):-**

ఆవర్తన కార్మికశక్తి సర్వే (Periodic Labour Force Survey - PLFS) జనవరి-మార్చి 2024 త్రైమాషిక బులిటెన్ ప్రకారం దేశంలో నగరాలలో కార్మిక శక్తి 32% ఉండగా, తెలంగాణలో 29.79%గా ఉంది. రాష్ట్రంలోని మొత్తం పనిచేసే వయోజనలో 21% మంది పరిశ్రమ రంగం ద్వారా ఉపాధి పొందుతున్నారు.


- ★ రాష్ట్రంలో పారిశ్రామిక రంగం ద్వారా ఉపాధి పొందుతున్న వారి సంఖ్య - 29,90,043
- ★ ఉపరంగాల వారీగా ఉపాధి పొందుతున్న వారి శాతం



To order Books visit : www.targetgroups123.in

| | |
|---|---|
| 1. తయారీ రంగం | 52% |
| 2. నిర్మాణ రంగం | 42% |
| 3. గనులు & ద్రవ్యకాలు | 3% |
| 4. విద్యుత్, గ్యాస్ & నీటిసరఫరా | 3% |

★ ఈ రిపోర్టు ప్రకారం ఎగుమతి ప్రోత్సాహక సంస్థాగత ఫ్రేమ్‌వర్క్ & ఎగుమతి పర్యావరణ వ్యవస్థలో తెలంగాణ **12వ** స్థానాన్ని సాధించింది.




**ఎగుమతులు (Exports)**

★ తెలంగాణ రాష్ట్రం 2022-23 సం॥లో రూ.3,33,042 కోట్ల విలువైన వస్తు సేవలను ప్రపంచ మార్కెట్‌కు ఎగుమతి చేసింది. ఇందులో అధిక భాగం 72.45% సేవల రంగం నుండి ఎగుమతి చేశారు.

★ వీటిలో ఫార్మాస్యూటికల్స్ & ఆర్గానిక్ కెమికల్స్ సుమారుగా మొత్తం వస్తు ఎగుమతులలో **52%** ఆక్రమించాయి.

★ బిజినెస్ ఎన్విరాన్‌మెంట్ ఇండికేటర్‌లో ఉత్తరప్రదేశ్, రాజస్థాన్‌లను వెనక్కి నెట్టి 100% స్కోరుతో తెలంగాణ అత్యుత్తమ ప్రదర్శన కనపరిచింది. ఇన్నోవేషన్ ఇండెక్స్ పనితీరు మరియు తక్కువ విద్యుత్ వ్యయం ఇందుకు ప్రధాన కారణం.

| క్ర.సం. | 2023-24లో వస్తువుల ఎగుమతి | విలువ (కోట్లలో) | శాతం |
|---|---|---|---|
| 1. | ఫార్మసూటికల్ ఉత్పత్తులు | 36,893 | 32% |
| 2. | కర్బన రసాయనాలు | 23,257 | 20% |
| 3. | ఎయిర్ క్రాఫ్ట్, స్పేస్‌క్రాఫ్ట్ భాగాలు | 15,907 | 14% |
| 4. | ఎలక్ట్రికల్ యంత్రాలు | 7375 | 6% |
| 5. | న్యూక్లియర్ రియాక్టర్స్, బాయిలర్స్ | 4740 | 4% |

ఆధారం : ఆర్థిక సర్వే-2024

★ 2023-24 సం॥నికి తెలంగాణ నుండి అత్యధికంగా ఎగుమతులు పొందుతున్న మొదటి 10 దేశాలు

| | దేశం | రాష్ట్ర వస్తు ఎగుమతుల్లో వాటా(%) | | దేశం | రాష్ట్ర వస్తు ఎగుమతుల్లో వాటా(%) |
|---|---|---|---|---|---|
| 1 | అమెరికా | 28.16 | 2 | UAE | 6.90 |
| 3 | చైనా | 5.20 | 4 | సౌదీ | 4.02 |
| 5 | కువైట్ | 3.71 | 6 | UK | 3.10 |
| 7 | జర్మనీ | 2.10 | 8 | రష్యా | 1.88 |
| 9 | బంగ్లాదేశ్ | 1.72 | 10 | కెనడా | 1.54 |



To order Books visit : www.targetgroups123.in

- ★ నీతి ఆయోగ్ ఎగుమతి సంసిద్ధత సూచీ 2022 ప్రకారం తెలంగాణ నుండి 170 దేశాలకు ఎగుమతులు చేయబడుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్ వ్యాప్తి ఎక్కువగా వున్న రాష్ట్రాలలో తెలంగాణ **4వ స్థానంలో** కలదు.
- ★ రాష్ట్రం నుండి ఎగుమతి అవుతున్న సరుకులలో అధిక వాటాను అమెరికా, చైనా, UAE దేశాలు కలిగి ఉన్నాయి.

**తెలంగాణ నుండి జరిగే వాణిజ్య ఎగుమతులలో మొదటి 5 స్థానాలలో గల జిల్లాలు**

| క్ర.సం. | జిల్లా | ఎగుమతుల విలువ | శాతం |
|---|---|---|---|
| 1. | రంగారెడ్డి | 34,249 | 29 |
| 2. | మేడ్చల్ | 25,444 | 22 |
| 3. | సంగారెడ్డి | 21,939 | 19 |
| 4. | హైదరాబాద్ | 19,435 | 17 |
| 5. | నల్గొండ | 2961 | 3 |

**ఆధారం :** ఆర్థిక సర్వే-2024

- ★ పై 5 జిల్లాల వాటా సుమారుగా 90%గా కలదు. కాగా సుమారు 50% వాటాను రంగారెడ్డి & మేడ్చల్ జిల్లాలు సమకూరుస్తున్నాయి.

## భౌగోళిక గుర్తింపు (Geographical Indication - GI)



- ★ ఇది ఒక నిర్దిష్ట వస్తువుకు సంబంధించిన ప్రదేశానికి పుట్టుక (పట్టణం, మతం, దేశం)ను తెలిపే పేరు సూచిక.
- ★ ఇండియా 1999లో ***Geographical Indications of Goods (Registration and Protection) Act*** ను తీసుకువచ్చింది.
- ★ ఈ చట్టం **2003 సెప్టెంబర్ 15** నుండి అమలు జరుగుతున్నది.
- ★ GI టాగ్‌వల్ల GI పొందిన వస్తువును రిజిస్టర్డ్ ఉపయోగదారులు తప్ప వేరేవారు వాడరాదు.
- ★ GI లోగోలో GI & 3 రంగులు ఉంటాయి. దీనిని **2019 జూన్ 24**న కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.
- ★ దీని ట్యాగ్ లైన్ – **Invaluable Treasures of Incredible India**
- ★ మనదేశంలో మొదటగా GI టాగ్ పొందినది – **డార్జిలింగ్ టీ** (2004-05)
- ★ తెలంగాణ ప్రాంతం నుండి భౌగోళిక గుర్తింపు పొందిన మొదటి వస్తువు – **పోచంపల్లి ఇక్కత్ చీర** (2004-05)
- ★ రాష్ట్రం ఏర్పడిన తరువాత 2014 నుండి ఇప్పటి వరకు భౌగోళిక గుర్తింపు పొందిన ఉత్పత్తుల సంఖ్య – **7.**

**తెలంగాణలో GI టాగ్ పొందినవి**

| క్ర.సం. | వస్తువు | సంవత్సరం | జిల్లా |
|---|---|---|---|
| 1. | పోచంపల్లి ఇక్కత్ | 2004-05 | యాదాద్రి భువనగిరి |
| 2. | కరీంనగర్ సిల్వర్ ఫిలిగ్రీ | 2007-08 | కరీంనగర్ |
| 3. | నిర్మల్ ఫర్నీచర్ & టాయ్స్ | 2008-09 | నిర్మల్ |
| 4. | నిర్మల్ పేయింటింగ్స్ | 2008-09 | నిర్మల్ |
| 5. | చేర్యాల్ స్క్రోల్ పేయింటింగ్స్ | 2010-11 | సిద్ధిపేట |
| 6. | పెంబర్తి లోహ క్రాఫ్ట్ | 2010-11 | జనగాం |
| 7 | హైదరాబాద్ హలీమ్ | 2010-11 | హైదరాబాద్ |
| 8 | గద్వాల్ చీరలు | 2010-11 | జోగులాంబ గద్వాల |
| 9 | సిద్ధిపేట గొల్లభామ చీరలు | 2011-12 | సిద్ధిపేట |
| 10 | నారాయణ్‌పేట్ చేనేత చీరలు | 2012-13 | నారాయణ్‌పేట |



To order Books visit : www.targetgroups123.in

| | | | |
|---|---|---|---|
| 11 | పోచంపల్లి ఇక్కత్ లోగో | 2017-18 | యాదాద్రి భువనగిరి |
| 12. | బంగినపల్లి మామిడి పండు | 2017-18 | ఇండియా (తెలంగాణ & ఏపి) |
| 13 | డోక్రామెటల్ | 2017-18 | ఆదిలాబాద్ |
| 14 | దర్రీస్ | 2017-18 | వరంగల్ |
| 15 | పుట్టపాక తేలియా రుమాల్ | 2020-21 | యాదాద్రి భువనగిరి |
| 16 | తాండూరు కందిపప్పు | 2022-23 | వికారాబాద్ |
| 17 | లాడ్‌బజార్ లక్కగాజులు | 2023-24 | హైదరాబాద్ |

నోట్ : 2024 ఆగస్ట్ నాటికి తెలంగాణలోని 17 ఉత్పత్తులకు భౌగోళిక గుర్తింపు లభించింది.

ఆర్థిక అభివృద్ధికి దోహదం చేసే ప్రధాన రంగాలలో వ్యవసాయం, పరిశ్రమలతోపాటు సేవారంగం (Service Sector) కూడా ముఖ్యమైనది. ఒక దేశ ఆర్థిక వ్యవస్థ ఆధునికతను తెలిపేది సేవారంగం అని చెప్పవచ్చు. భారతదేశంలో 1991 సంవత్సరం నుండి సేవారంగం యొక్క క్రమంగా క్రియాశీలకంగా మారుతుంది.

## సేవారంగం - ఉపరంగాలు

**1. వర్తకం, మరమ్మతులు, హోటళ్లు మరియు రెస్టారెంట్లు**

ఎ. వర్తకం & మరమ్మత్తు సేవలు
బి. హోటళ్లు & రెస్టారెంట్లు

**2. రవాణా, స్టోరేజీ, కమ్యూనికేషన్ & ప్రసార సంబంధిత సేవలు**

ఎ. రైల్వేలు
బి. రోడ్డు రవాణా
సి. జల రవాణా
డి. వాయు రవాణా
ఇ. రవాణాకు సంబంధించిన సేవలు
ఎఫ్. స్టోరేజీ
జి. కమ్యూనికేషన్ & ప్రసార సంబంధిత సేవలు

**3. ఫైనాన్షియల్ సేవలు**

**4. రియల్ ఎస్టేట్, నివాస గృహాల యాజమాన్యం ప్రొఫెషనల్ సేవలు**

**5. ప్రభుత్వ పరిపాలన**

**6. ఇతర సేవలు**

### సేవల రంగంలో ప్రస్తుతం ఉన్న అభివృద్ధి వేగాన్ని సుస్థిరం చేసుకోవడం కోసం చేపట్టవలసిన చర్యలు

★ పర్యాటక రంగం, స్థిరాస్థి వ్యాపారం వంటి కొన్ని ఉపసేవల రంగాలలో ఉద్యోగ అవకాశాలు చాలా అధికం.అట్టి అవకాశాలను వినియోగించుకోవాలి.

★ రాష్ట్రంలో ఉన్నతస్థాయి వృత్తి నిపుణుల సంఖ్య బాగా పెరిగి ఆయా రంగాలలో ఉద్యోగావకాశాల కోసం ఎదురు చూస్తున్నారు.

★ రాష్ట్రంలో వేగంగా పెరుగుతన్న పట్టణ జనాభాకు అనుగుణంగా సేవల రంగంలో అభివృద్ధి అత్యవసరం.

## సేవారంగం వాటా GSDP / GSVA

★ ఇండియాలో సేవారంగం యొక్క వృద్ధి ఆర్థిక వృద్ధి యొక్క సంప్రదాయ నమూనాలకు ఒక ప్రత్యేక ఉదాహరణ. విలువ ఆధారితపరంగా సేవారంగం ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అతిపెద్ద రంగం.

★ తెలంగాణలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో సేవారంగం **880,569** కోట్లతో అత్యధికంగా **65.70%** రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నుముకగా నిలిచింది.

★ గత ఐదు సంవత్సరాలుగా (2017-18 నుంచి 2022-23 వరకు) రాష్ట్రంలో నాలెడ్జ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, డేటా, టెక్నాలజీ సంబంధిత విధానాల్లో విజయవంతమైన పెట్టుబడుల ద్వారా సేవారంగం వృద్ధి 75.33%గా నమోదు అయినది.

★ 2023-24లో ప్రస్తుత ధరల వద్ద స్థూల రాష్ట్ర విలువల జోడింపు (GSVA)లో **65.70%** వాటాతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో సేవారంగం ప్రముఖ పాత్ర వస్తుంది.



To order Books visit : www.targetgroups123.in

- 2022-23 నుండి 2023-24 మధ్యకాలంలో రాష్ట్రంలో సేవారంగం ప్రస్తుత ధరల వద్ద స్థూల విలువ జోడింపు (GVA) సమ్మిళిత వార్షిక వృద్ధిరేటు భారతదేశ సగటు (9.5%) కంటే రాష్ట్రం 14.6%తో 5.1% పాయింట్లు అధికంగా కలదు.

**GSVA లో రంగాలవారీగా వాటా ప్రస్తుత ధరల వద్ద (2023-24, AE)**

| క్ర.సం. | రంగం | GSVA (కోట్లలో) | GSVA (శాతంలో) |
|---|---|---|---|
| 1 | వ్యవసాయ & అనుబంధ | 2,11,422 | 16% |
| 2 | పరిశ్రమలు (మైనింగ్ & క్వారీయింగ్) | 2,48,505 | 19% |
| 3 | సేవా రంగం | 8,80,569 | 66% |

- వాణిజ్యం, మరమ్మత్తులు, హెూటల్స్ అండ్ రెస్టారెంట్స్ ఉపరంగం. 2022-23 నుండి 2023-24 వరకు ప్రస్తుత ధరల ప్రకారం మధ్య గరిష్ఠ సమ్మిళిత వార్షిక వృద్ధిరేటు (CAGR) 20.81%ను సాధించి అతిముఖ్యమైన ఉపరంగంగా ఉంది.

| క్ర.సం. | ఉపరంగం | వాటా |
|---|---|---|
| 1 | వర్తకం, మరమ్మత్తులు, హోటల్స్ & రెస్టారెంట్స్ | 20.81% |
| 2 | రవాణా, నిల్వ, కమ్యూనికేషన్, బ్రాడ్‌కాస్టింగ్ | 15% |

**2022-23 (FRE) నుండి 2023-24 (AE) మధ్య సేవారంగంలోని ఉపరంగాల వాటా (శాతంలో)**

| సం॥ | వర్తకం, మరమ్మత్తులు, హోటల్స్ & రెస్టారెంట్స్ | రవాణా, నిల్వ, కమ్యూనికేషన్, బ్రాడ్ కాస్టింగ్ | ఆర్థిక సేవలు | రియల్ ఎస్టేట్ ఓనర్‌షిప్ ఆఫ్ హౌసింగ్ & ప్రొఫెషన్ సర్వీస్ | ప్రజాపాలన | ఇతర సేవలు |
|---|---|---|---|---|---|---|
| 2022-23 | 27.6 | 11.6 | 7.9 | 36.8 | 4.5 | 11.7 |
| 2023-24 | 29 | 11.6 | 7.6 | 35.6 | 4.5 | 11.7 |

**ప్రస్తుత ధరల సేవారంగం GVA లో వృద్ధిరేటు (2022-23 నుండి 2023-24 వరకు) కోట్లలో**

| సంవత్సరం | తెలంగాణ | ఇండియా | వృద్ధిరేటు (%) |
|---|---|---|---|
| 2022-23 | 7,68,384 | 1,33,60,808 | 14.6% |
| 2023-24 | 8,80,569 | 1,46,35,339 | 9.5% |

**ఆధారం :** Socio-Economic outlook-2024

## సేవా రంగంలో ఉపాధి :

- PLFS 2024 జనవరి నుండి మార్చి వరకు ప్రకారం తెలంగాణలో మొత్తం శ్రామిక శక్తిలో 1/3వంతు శ్రామిక శక్తి సేవారంగంపై ఆధారపడి ఉపాధి పొందుచున్నారు.
- తెలంగాణలో పట్టణ ప్రాంతాలలో సేవారంగంపై ఆధారపడి ఉపాధి పొందుతున్నవారు (66.6%) జాతీయ స్థాయి (62.2%) కంటే ఎక్కువగా కలరు.

**2023-24 సం॥నికి సేవారంగంలో లింగపరమైన ఉపాధి (తెలంగాణ - ఇండియా)**

| తెలంగాణ | | ఇండియా | |
|---|---|---|---|
| స్త్రీలు | పురుషులు | స్త్రీలు | పురుషులు |
| 63.96% | 67.63% | 63.40% | 61.70% |

- తెలంగాణలో పురుష మరియు శ్రామికులు అనేది జాతీయ స్థాయి కంటే ఎక్కువ.



To order Books visit : www.targetgroups123.in

# ఆర్థిక మౌలిక సదుపాయాలు

- రాష్ట్ర ఆర్థిక పురోగతికి అధిక విద్యుత్ వినియోగం అనేది ఒక సూచిక వంటిది. రాష్ట్ర గ్రిడ్, మార్చి 8, 2024న 15,623 మెగావాట్ల గరిష్ట విద్యుత్ డిమాండ్‌ను తీర్చింది మరియు మార్చి 14, 2024 న 308.54 MU అత్యధిక వినియోగాన్ని నమోదు చేసింది.
- తెలంగాణ ప్రభుత్వం , సంక్షేమ కార్యక్రమాల అమలులో భాగంగా, తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న వారి గృహావసరాలను తీర్చడానికి "గృహ జ్యోతి పథకం" క్రింద నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందిస్తుంది. జూన్ 30, 2024 నాటికి, ఈ పథకం క్రింద 487.93 కోట్ల రూపాయల సబ్సిడీతో, 137.43 లక్షల 'జీరో' బిల్లులు పంపిణీ చేయబడ్డాయి.
- అధిక రాబడి ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులకు నిధులు సమకూర్చడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఫిబ్రవరి 21, 2024న, నారాయణపేట జిల్లాలోని మక్తల్, నారాయణపేట మరియు కొడంగల్ నియోజకవర్గాల్లో ని కరువు పీడిత ప్రాంతాలలో లక్ష ఎకరాలకు సాగునీరు అందించాలనే ఉద్దేశ్యంతో గౌరవ ముఖ్యమంత్రి గారు "నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం"ను ప్రారంభించారు.
- రాష్ట్ర ప్రభుత్వం, పట్టణ ప్రణాళిక మరియు మౌలిక సదుపాయాల కల్పనలో కూడా నూతన ప్రమాణాలను పాటిస్తుంది. రెండవ దశ మెట్రో నిర్మాణంలో భాగంగా, హైదరాబాద్ యొక్క మెట్రో రైలు వలయంను 73 కిలోమీటర్ల వరకు విస్తరించడానికి ప్రాధాన్యత నిచ్చారు.
- తెలంగాణలో, ప్రస్తుత ధరల ప్రకారం 2022-23 (FRE) మరియు 2023-24 (AE) మధ్య ద్వితీయ రంగం 10.1% పెరిగింది. అదే కాలంలో తయారీ ఉప-రంగం 9.6%. వృద్ధి రేటును సాధించింది.
- 2023-24 (AE) కి ప్రస్తుత ధరల ప్రకారం తెలంగాణ స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి (GSDP) లో సేవల రంగం 65.7% వాటాను కలిగి ఉండి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో అత్యంత ఆధిపత్య రంగంగా మారింది.
- గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎ.రేవంత్ రెడ్డి గారి నాయకత్వం లో, దావోస్ లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వార్షిక సమావేశంలో తెలంగాణ రాష్ట్రానికి రూ.40,232 కోట్ల కొత్త పెట్టుబడి ప్రతిపాదనలు వచ్చాయి. ఇది మునుపటి సంవత్సరం మొత్తానికి దాదాపు రెట్టింపు.
- సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (SCCL) 2023-24 లో 70.02 MT ల బొగ్గును ఉత్పత్తి చేయడం ద్వారా కొత్త మైలురాయిని సాధించడంతో రాష్ట్ర మైనింగ్ రంగం గణనీయమైన వృద్ధిని సాధిస్తోంది. 2022-23లో ఉత్పతి చేయబడిన 67.14 MTల బొగ్గుతో పోలిస్తే ఇది 4.3% పెరిగింది.
- రాష్ట్రంలో పర్యాటకాన్ని ప్రోత్సహించడంలో పురోగతి సాధించేందుకు, పర్యావరణ-పర్యాటక సర్క్యూట్‌లు అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం సంప్రదిం పుల కమిటీని ఏర్పాటు చేసింది. విభిన్న సహజ ప్రకృతి దృశ్యాలు మరియు సుసంపన్నమైన జీవవైవిధ్యాన్ని ఉపయోగించుకోవడం ద్వారా తెలంగాణను ఒక ప్రముఖ పర్యావరణ పర్యాటక గమ్యస్థానంగా నెలకొల్పడం ప్రభుత్వ లక్ష్యం. ఇప్పటి వరకు 12 గమ్యస్థానాలను గుర్తించారు.



To order Books visit : www.targetgroups123.in

## విద్యుత్ రంగం (2024 ఆర్థిక సర్వే ప్రకారం)

- ఉమ్మడి ఏపీ యొక్క మొత్తం వ్యవస్థాపిత సామర్థ్యాన్ని రెండు కొత్త రాష్ట్రాల మధ్య **53.89%(తెలంగాణ)** మరియు **46.11%(ఏపీ)** నిష్పత్తిలో విభజించారు.
- తెలంగాణ రాష్ట్రం ఏర్పడేనాటికి **2700 MW** డిమాండ్ లోటు (Demand deficit) మరియు 4-8 గంటల లోడ్ రిలీఫ్ ఉండేది. దీర్ఘకాల సుస్థిర చర్యల వల్ల ప్రస్తుతం అన్ని రంగాలకు 24×7 పవర్ సప్లై జరుగుతున్నది.
- 2014-15 నాటికి రాష్ట్రం యొక్క సంగ్రహణ సామర్థ్యం(Contracted Capacity) - **7,872 మెగావాట్లు**. 2014లో పవర్ షార్టేజ్ 2700 మెగావాట్లుగా ఉండేది. 2023-24 నాటికి తెలంగాణ రాష్ట్రం 20,191 MW సంగ్రహణ సామర్థ్యం కలిగి ఉన్నది. అనగా సంగ్రహణ సామర్థ్యం సుమారు 2 1/2 రెట్లు పెరిగింది. ప్రస్తుతం 24×7 నాణ్యమైన, నమ్మదగిన విద్యుత్ సరఫరా అన్ని రంగాలకు జరుగుతోంది. 28.34 లక్షల వ్యవసాయ వినియోగదారులకు నిరంతర విద్యుత్‌ను అందిస్తున్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. దీనికోసం 2021-22 బడ్జెట్‌లో రూ.10,500 కోట్ల సబ్సిడీని ఉచిత విద్యుత్‌ను అందించడం కోసం శక్తి రంగానికి కేటాయించారు. 2014-15 లో వ్యవసాయ వార్షిక విద్యుత్ వినియోగం 11,671 MU ఉండగా, 2023-24 నాటికి 19,995 MU కి పెరిగింది.
- శక్తి రంగం యొక్క GSDP (ప్రస్తుత ధరలలో) 2022-23 (FRE) 22,229 కోట్లు ఉండగా, 2023-24 (AE) నాటికి 24,540 కోట్లు, అనగా 2291 కోట్లు పెరిగింది.

## విద్యుత్ వినియోగ నిష్పాదన (Electricity Consumption Performance) - MU

**విద్యుత్ రంగంలో తెలంగాణ వినియోగం పనితీరు (MU)**

| క్ర.సం. | సంవత్సరం | మొత్తం వినియోగం పనితీరు | వృద్ధిరేటు (%) | |
|---|---|---|---|---|
| 1. | 2014-15 | MU | 39,519 | - |
| 2. | 2015-16 | MU | 41,045 | 3.86 |
| 3. | 2016-17 | MU | 44,783 | 9.11 |
| 4. | 2017-18 | MU | 50,442 | 12.63 |
| 5. | 2018-19 | MU | 57,454 | 13.95 |
| 6. | 2019-20 | MU | 58,515 | 1.85 |
| 7. | 2020-21 | MU | 57,006 | -2.58 |
| 8. | 2021-22 | MU | 61,267 | 7.47 |
| 9. | 2022-23 | MU | 66,579 | 8.67 |
| 10. | 2023-24 | MU | 74,251 | 11.52 |
| | | **AAGR** | | **7.39** |
| | | **CAGR** | | **7.26** |
| | **వృద్ధి (%) (2014-15 నుండి 2023-24)** | | | **87.89** |

**2024 ఆర్థిక సర్వే ప్రకారం విద్యుత్ కనెక్షన్ల వివరాలు (శాతంపరంగా)**

| | అధికం గల జిల్లాలు | అల్పంగా గల జిల్లాలు |
|---|---|---|
| ★ గృహరంగం | 1) మేడ్చల్ మల్కాజ్‌గిరి, మెదక్<br>2) కొమురం భీం<br>3) హైదరాబాద్ | 1) నాగర్ కర్నూల్<br>2) మెదక్<br>3) జనగాం |
| ★ వ్యవసాయ రంగం | 1) నాగర్ కర్నూల్<br>2) మెదక్<br>3) జనగాం | 1) హైదరాబాద్<br>2) మేడ్చల్<br>3) రంగారెడ్డి |
| ★ పారిశ్రామిక & ఇతరాలు | 1) హైదరాబాద్<br>2) రంగారెడ్డి<br>3) కరీంనగర్ | 1) మహబూబాబాద్<br>2) జయశంకర్ భూపాలపల్లి<br>3) జనగామ |



To order Books visit : www.targetgroups123.in

**నోట్:** వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు లేని జిల్లా - **హైదరాబాద్.**

## సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్(SCCL)

- ★ దీనిలో తెలంగాణ, ఇండియాల వాటా - 51:49
- ★ సింగరేణి బొగ్గు నిల్వలు 350 కి.మీ. పొడవునా ప్రాణహిత-గోదావరి లోయలో మొత్తం 8,791 మి॥టు॥గా గుర్తించారు.
- ★ 2024 ఏప్రిల్ 30 నాటికి SSCL 39 గనులను, 41,660 కార్మికశక్తిని ఆపరేట్ చేస్తుంది. దేశంలోని మొత్తం బొగ్గు ఉత్పత్తిలో 7.5% వాటాను కలిగి ఉంది. ఒడిషాలోని నైని కోల్ బ్లాక్ కూడా SSCL కు కేటాయించారు.

**చొరవలు (Initiatives) :**

1. 234.5 MW సామర్థ్యం గల సౌరప్లాంట్ల అభివృద్ధి (229.5 MW భూమిపైన, 5 MW నీటిపైన)
2. 2024-25 మొదటి త్రైమాసికంలో 65.5 MW అదనపు విద్యుత్ అందజేత.
3. 232 MW నెట్ జీరో టార్గెట్‌పై ప్రణాళికది.

**ప్రగతి (Performance) :**

1. 2024 మార్చి చివరి నాటికి 944.74 MU ల సౌరశక్తి ఉత్పత్తి, దానిలో 925.57 MW గ్రిడ్‌కు ఎగుమతి.
2. 2023-24 లో మొత్తం 348.52 MU శక్తి ఉత్పత్తి కాగా, 341.24 MU ఎగుమతి చేయబడింది. అనగా 2022-23 తో పోల్చితే 7.40% శక్తి ఉత్పత్తిలో పెరుగుదల, 7.28% గ్రిడ్‌కు ఎగుమతి జరిగింది.
3. హరిత శక్తి ఉత్పత్తిలో భాగంగా Jawaharlal Nehru Centre for Advanced Scientific Research (JNCASR) తో కలిసి STPP జైపూర్ ప్లాంట్ వద్ద పైలట్ ప్రాజెక్ట్‌గా $CO_2$ నుండి మిథనాల్‌ను తయారు చేశారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా రోజుకి 500 kg ల సామర్థ్యాన్ని చేపట్టనున్నారు.
4. మందమర్రి ప్లాంట్ వద్ద (28 MW) 1 MW / 2.5 MWh బ్యాటరీ ఎనర్జీ స్టోరేజి సిస్టమ్‌ను స్థాపించడానికి ప్రణాళిక చేస్తుంది.
5. Ramagundam Fertiliser Corporation Limited (RFCL) దగ్గర గల RG-1 వద్ద గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ స్థాపనకు ప్రణాళికలు.
6. 100 MW వాయుశక్తి ప్రాజెక్ట్‌కు DPR
7. మణుగూరు దగ్గర గల పగిడేరు ప్రాంతంలో భూగర్భోష్ణశక్తి (Clean Energy) సామర్థ్యాన్ని 5 KW ఉత్పత్తి ట్రయల్స్‌తో, భవిష్యత్‌లో 20 KW కి పెంచడం. ఈ మధ్య Telangana Renewable Energy Development Corporation (TGREDCO), ONGC, SCCL లు 200 MW ఉత్పత్తి సామర్థ్యం ఈ ప్రాంతానికి ఉన్నదని గుర్తించాయి.

## రాష్ట్రంలో గల రహదారులు (ఆర్థిక సర్వే-2024)

- ❖ రాష్ట్రంలో రహదారుల పొడవు : 1,10,756 కి.మీ., దీనిలో 61.88% గ్రామీణ రోడ్లు కాగా, 25.92% రాష్ట్ర రహదారులు మరియు జిల్లా రోడ్లుగా, 4.06% జాతీయ రహదారులుగా, 8.14% GHMC రోడ్లు ఉన్నాయి.
- ❖ జిల్లాలవారీగా అధిక పొడవైన రోడ్ల నెట్‌వర్క్ రంగారెడ్డిలో ఉన్నది. తర్వాత స్థానంలో నల్గొండ ఉంది.
- ❖ రాష్ట్రంలో రోడ్డు వ్యవస్థను 4 రకాలుగా విభజించవచ్చు.
  - i) జాతీయ రహదారులు (National Highways - NH)
  - ii) R & B యాజమాన్యంలో గల రోడ్లు (Roads Managed by R & B)
  - iii) పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ (PRED) యాజమాన్యంలో గల రోడ్లు
  - iv) GHMC యాజమాన్యంలో గల రోడ్లు

| క్ర.సం. | రోడ్డు రకం | పొడవు (kms) | శాతం (%) |
|---|---|---|---|
| 1. | జాతీయ రహదారులు | 4497 | 4.06 |
| 2. | R & B రోడ్లు | 28,707 | 25.92 |
| 3. | PRED రోడ్లు | 68,539 | 61.88 |
| 4. | GHMC రోడ్లు | 9013 | 8.14 |
| | **మొత్తం** | **1,10,756** | **100** |

**నోట్ :** All Weather Roads కేటగిరి కిందకి CC రోడ్లు, మెటల్డ్ రోడ్లు, బ్లాక్ టాప్ రోడ్లు వచ్చును.



To order Books visit : www.targetgroups123.in

**రోడ్ల సాంద్రత (Road Density):**

- ప్రతి 100 చ.కి.మీలకు ఎంత దూరం రోడ్లు ఉన్నాయో తెలపడమే రోడ్ల సాంద్రత.
- 2023-24 సర్వే ప్రకారం తెలంగాణలో రోడ్ల సాంద్రత : 98.8 కి.మీ.
- రోడ్ల సాంద్రత అత్యధికంగా హైదరాబాద్‌లో (1332.7 కి.మీ), అతి తక్కువగా ములుగులో (41.3 కి.మీ.) కలదు.

| క్ర.సం. | అధిక రోడ్ల సాంద్రత గల జిల్లాలు | రోడ్ల సాంద్రత (km) | అత్యల్ప రోడ్ల సాంద్రత గల జిల్లాలు | రోడ్ల సాంద్రత (km) |
|---|---|---|---|---|
| 1 | హైదరాబాద్ | 1332.7 | ములుగు | 41.3 |
| 2 | మేడ్చల్ మల్కాజ్‌గిరి | 385.4 | భద్రాద్రి | 61.0 |
| 3 | రంగారెడ్డి | 158.1 | నాగర్ కర్నూల్ | 64.6 |
| 4 | కరీంనగర్ | 137.4 | కుమురం భీం | 66 |
| 5 | వరంగల్ | 129.2 | మంచిర్యాల్ | 68.9 |

**నోట్ :** మెటల్, నాన్ మెటల్ రోడ్లు హైదరాబాద్‌లో లేవు.

**జిల్లాలు - రవాణశాఖ కోడ్‌లు**

| జిల్లా పేరు | రవాణశాఖ కోడ్ నెం. | జిల్లా పేరు | రవాణశాఖ కోడ్ నెం. |
|---|---|---|---|
| ఆదిలాబాద్ | TG 01 | కరీంనగర్ | TG 02 |
| హనుమకొండ | TG 03 | ఖమ్మం | TG 04 |
| నల్గొండ | TG 05 | మహబూబ్‌నగర్ | TG 06 |
| రంగారెడ్డి | TG 07 | మేడ్చల్ మల్కాజిగిరి | TG 08 |
| హైదరాబాద్ | TG 9, 10, 11, 12, 13, 14 | నిజామాబాద్ | TG 16 |
| | | సంగారెడ్డి | TG 15 |
| కామారెడ్డి | TG 17 | నిర్మల్ | TG 18 |
| మంచిర్యాల | TG 19 | కొమురంభీమ్ | TG 20 |
| జగిత్యాల | TG 21 | పెద్దపల్లి | TG 22 |
| రాజన్న సిరిసిల్ల | TG 23 | వరంగల్ | TG 24 |
| జయశంకర్ భూపాలపల్లి | TG 25 | మహబూబాబాద్ | TG 26 |
| జనగాం | TG 27 | భద్రాద్రి కొత్తగూడెం | TG 28 |
| సూర్యాపేట | TG 29 | యాదాద్రి భువనగిరి | TG 30 |
| నాగర్‌కర్నూల్ | TG 31 | వనపర్తి | TG 32 |
| జోగులాంబ గద్వాల | TG 33 | వికారాబాద్ | TG 34 |
| మెదక్ | TG 35 | సిద్దిపేట | TG 36 |
| ములుగు | TG 37 | నారాయణ్‌పేట్ | TG 38 |

**నోట్:**
1. RTC వాహనాల నంబర్ 'Z' అనే అక్షరంతో ప్రారంభమగును.
2. పోలీస్ వాహనాల నంబర్ (9 లోపు) 'P' అనే అక్షరంతో ప్రారంభమగును.
3. 2023-24 సర్వే ప్రకారం తెలంగాణలోని మొత్తం వాహనాల సంఖ్య : 1,65,65,130. దీనిలో 73.4% మోటార్ సైకిల్స్ కలవు.



To order Books visit : www.targetgroups123.in

# పౌర విమానయానం (Civil Aviation)

## హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం



- పేరు – రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (RGIA- శంషాబాద్)
- ప్రారంభం–మార్చి 14, 2008. (2018 నాటికి 10 సంవత్సరాలు పూర్తి చేసుకుంది)
- సామర్థ్యం – సం॥నకు 40 మి॥ ప్రయాణీకులను వారి గమ్యస్థానానికి చేర్చే సామర్థ్యమును కలిగి ఉంది.
- విస్తీర్ణం : 5500 ఎకరాలు.
- దీనిలో దేశీయ టర్మినల్‌కు ఎన్.టి.ఆర్ పేరు పెట్టారు.
- ఈ విమానాశ్రయానికి ఆర్.టి.సి వాళ్ళు ప్రత్యేకంగా నడుపుతున్న బస్సు : **పుష్పక్.**
- 11.6 కి.మీ ల పొడవైన పి.వి.నరసింహారావు ఎక్స్‌ప్రెస్ హైవే ద్వారా వేగంగా శంషాబాద్ ఎయిర్‌పోర్టును చేరుకోవచ్చు.

**నోట్ :** రాష్ట్రంలో అతి పొడవైన ఫ్లైఓవర్ : పి.వి.నరసింహారావు ఎక్స్‌ప్రెస్ హైవే

- యాజమాన్యం: జి.ఎం.ఆర్. (గ్రంధి మల్లికార్జున రావు) హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయ లిమిటెడ్ (GHIAL).

| క్ర.సం. | సంస్థ | వాటా |
|---|---|---|
| 1. | G.M.R గ్రూపు | **63%** |
| 2. | కేంద్ర ప్రభుత్వం (Airports Authority of India-AAI) | **13%** |
| 3. | తెలంగాణ ప్రభుత్వం | **13%** |
| 4. | MAHB (Malaysia Airports Holding's Berhad) | **11%** |

## ప్రత్యేకతలు :

- విస్తీర్ణంలో దేశంలోనే అతిపెద్ద ఎయిర్‌పోర్టు. ఇది ప్రభుత్వ – ప్రైవేటు భాగస్వామ్యంలో (PPP) నడుస్తున్న తొలి హరిత అంతర్జాతీయ విమానాశ్రయం (First Greenfield International Airport)
- ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంలో నిర్మించిన 2వ ఎయిర్‌పోర్టు (మొదటిది కొచ్చిన్ ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్టు)
- ఎయిర్‌బస్–380 వంటి అతిపెద్ద విమానాల ప్రవేశానికి కూడా అనువైన నిర్మాణం.
- ఇది రెండు రన్‌వేలు కలిగిన మొదటి గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం

### హైద్రాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో ఎయిర్‌ట్రాఫిక్ ధోరణులు

| | అంశం | ఏప్రిల్ 23 నుండి మార్చి 24 | ఏప్రిల్ 22 నుండి మార్చి 23 | పెరుగుదల శాతం |
|---|---|---|---|---|
| ప్రయాణీకుల రద్దీ (మిలియన్స్) | దేశీయ | 20.83 | 17.58 | 18.49% |
| | అంతర్జాతీయ | 4.21 | 3.42 | 23.10% |
| | మొత్తం | **25.04** | **21** | **19.24%** |
| ఎయిర్ ట్రాఫిక్ కదలికలు | దేశీయ | 1,49,170 | 1,37,640 | 8.38% |
| | అంతర్జాతీయ | 27,995 | 22,957 | 21.95% |
| | మొత్తం | **1,77,166** | **1,60,597** | **10.32%** |
| కార్గో (MTలలో) | దేశీయ | 71,395 | 67,236 | 6.19% |
| | అంతర్జాతీయ | 85,799 | 76,054 | 12.81% |
| | మొత్తం | **1,57,194** | **1,43,290** | **9.70%** |

ఆధారం : ఆర్థిక సర్వే–2024



To order Books visit : www.targetgroups123.in

# సామాజిక మౌలిక సదుపాయాలు మరియు అభివృద్ధి

## సంక్షేమం

- ★ **అభయ హస్తం - ఆరు హామీలు :** ఆర్థిక సహాయం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సబ్సిడీ LPG సిలిండర్లు, రైతులకు మద్దతు, అర్హులైన గృహాలకు ఉచిత విద్యుత్, గృహనిర్మాణ సహాయం, విద్యా స్కాలర్‌షిప్ లు, ఆరోగ్య బీమా మరియు బలహీన వర్గాలకు పెన్షన్‌లు అందించడంతోపాటు మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం మరియు చేయూత వంటి సమగ్ర పథకాలను రూపొందించింది.
- ★ అభయ హస్తం కింద వాగ్దానం చేసిన వివిధ పథకాలకు అర్హులైన లబ్ధిదారుల నుండి దరఖాస్తులను స్వీకరించే లక్ష్యంతో రాష్ట్రంలో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించబడింది ఇందులో 1.28 కోట్లకు పైగా దరఖాస్తులు వచ్చాయి.
- ★ తెలంగాణ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం ఇప్పటికే నాలుగు హామీలను అమలు చేసింది. 30 జూన్ 2024 నాటికి, మొత్తం 62.13 కోట్ల మంది మహిళా ప్రయాణికులు ఉచిత బస్సు ప్రయాణం చేశారు మరియు 54.75 లక్షల సబ్సిడీ LPG సిలిండర్ లను మహా లక్ష్మి పథకం కింద పంపిణీ చేశారు.
- ★ గృహ జ్యోతి కింద, జూన్ 30, 2024 నాటికి 200 యూనిట్ల కంటే తక్కువ విద్యుత్ వినియోగించే గృహాలకు మొత్తం 1.37 కోట్ల 'సున్నా' విద్యుత్ బిల్లులు పంపిణీ చేయబడ్డాయి.
- ★ 956 ప్రజాపాలన సేవా కేంద్రాలు (PPSKలు) (గ్రామీణంలో 556, పట్టణాలలో 400) రాష్ట్రంలో పనిచేస్తున్నాయి, ఇవి ప్రజాపాలన దరఖాస్తు దారులు కొత్తగా ప్రారంభించిన గృహజ్యోతి మరియు మహాలక్ష్మి పథకాల కింద ప్రయోజనాలను పొందేందుకు వారి సమాచారంను సరిదిద్దుకునేందుకు వీలు కల్పిస్తున్నాయి.
- ★ షెడ్యూల్డ్ కులాలు (SC) మరియు షెడ్యూల్డ్ తెగల (ST) ఆర్థిక, విద్య మరియు సామాజిక అభివృద్ధిపై దృష్టి సారించడం ద్వారా వారి సంక్షేమానికి మద్దతుగా ప్రభుత్వం ఒక చట్టాన్ని రూపొందించింది. 2023-24లో SC అభివృద్ధికి రూ.14,648.94 కోట్లు, ST అభివృద్ధికి రూ.10,398.96 కోట్లు ఖర్చు చేశారు.
- ★ 2023-24లో కళ్యాణలక్ష్మి/షాదీముబారక్ పథకం కింద 23,636 SC, 17,715 ST, 83,067 BC/EBC మరియు 41,858 అల్పసంఖ్యా క కుటుం బాలకు రూ.1,664.82 కోట్లు పంపిణీ చేశారు.
- ★ 1,42,785 SC, 1,36,600 ST, 2,44,766 BC మరియు 44,949 అల్పసంఖ్యాక వర్గాల విద్యార్థులకు ప్రీ-మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షి ప్ ల కిం ద మొత్తం రూ.505.26 కోట్లు పంపిణీ చేశారు.
- ★ 2023-24 ఆర్థిక సంవత్సరంలో 1,92,908 BC లు, 21,482 EBC, 53,883 అల్పసంఖ్యాక వర్గాల విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద మొత్తం రూ.484.9 కోట్లు పంపిణీ చేశారు.
- ★ SC/ST/BC/EBC మరియు అల్పసంఖ్యాక వర్గాల విద్యా ర్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో 268 సాంఘిక సంక్షేమ గురుకులాలు (రెసిడెన్షియల్స్), 188 గిరిజన సంక్షేమ గురుకులాలు, 327 వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకులాలు మరియు ఆర్థికంగా వెనుకబడిన అల్పసంఖ్యాక వర్గాల కొరకు 204 గురుకులాలు విద్యను అందిస్తున్నాయి.
- ★ విదేశీ స్కాలర్‌షిప్ పథకం కింద 252 మంది SC, 164 ST, 285 BC, 15 EBC, 250 మంది మైనారిటీ విద్యార్థులు ఇప్పటి వరకు రూ. 281.17 కోట్లతో లబ్ధి పొందారు.
- ★ 2023-24లో 2,239 SC, 2,802 ST, 48,120 BC, EBC లబ్ధిదారులకు, 11,649 అల్పసంఖ్యాక లబ్ధిదారులకు, 426 మంది క్రిస్టియన్ అల్పసంఖ్యాక లబ్ధిదారులకు ఆర్థిక సహాయ పథకం కింద రూ. 680.31 కోట్ల మొత్తం సబ్సిడీ అందించారు.
- ★ ప్రజా పంపిణీ వ్యవస్థ (PDS) ద్వారా 17,235 దుకాణాల (FPS) పరిధిలో గల 89.97 లక్షల ఆహార భద్రత కార్డులలో గల 281.71 లక్షల మంది లబ్ధిదారులకు సేవలు అందుతున్నాయి.
- ★ **ఇందిరమ్మ ఇండ్లు కార్యక్రమం :** ఈ కార్యక్రమం ద్వారా రాబోవు ఐదేళ్లలో పేదరికాన్ని అనుభవిస్తు న్న ప్రజల కోసం పూర్తి సబ్సిడీతో 22.50 లక్షల ఇళ్లను నిర్మించడం మరియు మహిళల పేర్లతో ఇళ్లను మంజూరు చేసి, లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా పెట్టుకుంది.



To order Books visit : www.targetgroups123.in

## విద్య మరియు నైపుణ్యాభివృద్ధి

★ **SC, ST, BC మరియు మైనారిటీలకు విద్యా మరియు ఆర్థిక మద్దతు :** తెలంగాణలో విద్యా అసమానతలను తగ్గించి, నాణ్యమైన విద్యను ప్రోత్సహించే లక్ష్యంతో అట్టడుగు వర్గాలకు ప్రీ మరియు పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్‌లు, విదేశీ విద్యా పథకాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు మరియు పోటీ పరీక్షల కోసం ఉచిత కోచింగ్ లను అందిస్తుంది. ఆర్థిక మద్దతు లో ఆదాయాన్ని పెంచే ఆస్తులు, భూమి కొనుగోలు పథకాలు మరియు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థిక సహాయం అందిస్తుంది.

★ 1,788 గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, 10,684 స్కూల్ అసిస్టెంట్లతో సహా 12,472 బదిలీలను ప్రభుత్వం పూర్తి చేసింది. అదనంగా, 1,250 ప్రధానోపాధ్యాయ పదోన్నతులు ఆమోదించబడ్డాయి. విద్య నాణ్యతను పెంచేందుకు ప్రభుత్వం ఖాళీలను గుర్తించి 11,062 ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం కొత్త DSC-2024 నోటిఫికేషన్‌ను జారీ చేసింది.

★ **విద్యపై దృష్టి :** మానవాభివృద్ధి మరియు పేదరిక నిర్మూలనకు ప్రాధాన్యతనిస్తూ, స్త్రీ-పురుషుల మధ్య అక్షరాస్యత అంతరాన్ని తగ్గించే ప్రయత్నాలతో, తెలంగాణ 2030 నాటికి 100% యువత అక్షరాస్యతను సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

★ **సమగ్ర శిక్షా కార్యక్రమం :** ఈ కార్యక్రమం బాల్య ప్రారంభ మరియు సార్వత్రిక ప్రాథమిక విద్య, మాధ్యమిక విద్య, ఉపాధ్యాయ శిక్షణ మరియు కంప్యూటర్ కోర్సులతో పాటు మధ్యాహ్న భోజన పథకాలు మరియు పాఠశాల మౌలిక సదుపాయాల మెరుగుదలను అనుబంధంగా అందిస్తుంది.

★ విద్యార్థుల పోషకాహార స్థితిని మెరుగుపరిచేందుకు, రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 28,807 పాఠశాలల్లో అల్పాహారం మరియు రాగి జావను అందజేయడం ద్వారా 23,05,801 మంది విద్యార్థులు ప్రయోజనం పొందుతున్నారు. ఇది ప్రస్తుతం నడుస్తున్న మధ్యాహ్న భోజన పథకానికి అదనం.

★ బాలికల హాస్టళ్లతో సహా దేశంలోనే అత్యధిక సంఖ్యలో పనిచేసే కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు (KGBV) తెలంగాణలో ఉన్నాయి. దేశం మొత్తంలో ఐదవ వంతుతో, KGBV లలో బాలికల నమోదులో రాష్ట్రం ముందుంది. ప్రస్తుతం 31 జిల్లాల్లో (హైదరాబాద్ మరియు మేడ్చల్ మినహా) 479 KGBVలు ఉన్నాయి. UDISE సమాచారం ప్రకారం, మొత్తం నమోదు 1,24,153 మంది బాలికలు ఉన్నారు.

★ **ఉన్నత విద్య మరియు సాంకేతిక విద్య :** కళాశాల విద్య సంచాలకుల వారు 146 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలను నిర్వహిస్తున్నారు. విద్యా కార్యక్రమాలు పాఠ్యాంశాల నవీకరణలు మరియు పరిశ్రమ భాగస్వామ్యాలకు ప్రాధాన్యత, 39.3% స్థూల నమోదు నిష్పత్ తితో ఉన్నత విద్యను మెరుగుపరుస్తుంది. TASK(తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్) నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ఉపాధిని మెరుగుపరుస్తూ విద్యార్థులు మరియు అధ్యాపకులకు ప్రయోజనం చేకూరుస్తుంది.

★ విద్యా శాఖ కోసం 21,19,439 పాఠశాల ఏకరూప దుస్తువులను కుట్టించే బాధ్యత మహిళా స్వయం సహాయక బృందాలకు (SHG) అప్పగించబడింది. ఇది సుమారు 30,000 SHG సభ్యులకు విలువైన ఆదాయ వనరులను అందించడం ద్వారా వారికి మద్దతు ఇస్తుంది. పెరిగిన ధరలను దృష్టిలో ఉంచుకొని గౌరవ ముఖ్యమంత్రి గౌరవ వేతనాన్ని ఏకరూప దుస్తువు ఒకటికి రూ. 50 నుండి రూ. 75కి పెంచారు. ఇది వారి కృషికి న్యాయమైన పరిహారం.

## ఆరోగ్యం మరియు శ్రేయస్సు

★ **ఆరోగ్య సంరక్షణ సదుపాయాలు:** రాష్ట్రంలో విస్తృతమైన ఆరోగ్య సదుపాయాలు ఉన్నాయి, అందులో 2 జిల్లా ఆసుపత్రులు (మిగతా జిల్లా ఆసుపత్రులను బోధన ఆసుపత్రులుగా ప్రమోట్ చేయబడ్డాయి), 26 బోధన ఆసుపత్రులు, 72 ఏరియా ఆసుపత్రులు, 97 కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలు, 882 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 4,745 ఆరోగ్య ఉపకేంద్రాలు ఉన్నాయి. వైద్య సంస్థలను విస్తరించడంలో కూడా ముఖ్యమైన పెట్టుబడులు పెట్టారు .



To order Books visit : www.targetgroups123.in

★ **ఆరోగ్య కార్యక్రమాలు :** రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం, తల్లి మరియు శిశు ఆరోగ్య కార్యక్రమాలు వంటి కార్యక్రమాలు ఆర్థిక భద్రతను అందించడంతో పాటు మెరుగైన ఆరోగ్య ఫలితాలను అందిస్తాయి. వీటిని MCH కిట్, న్యూట్రీషన్ కిట్ వంటి పథకాలు కూడా మద్దతు ఇస్తున్నాయి.

★ 2024 జూన్‌లో, ప్రజా వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ 435 సివిల్ అసిస్టెంట్ సర్జన్లను బర్తీ చేయడం ప్రారంభించింది. ఇందులో 431 పోస్టులు మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టరేట్‌లో, 4 పోస్టులు ఇన్స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ (IPM) లో ఉన్నాయి.

★ **అత్యవసర రవాణా సేవలు :** 108 అత్యవసర ఆరోగ్య రవాణా పథకం, 102 సర్వీసులు (అమ్మ ఒడి) వంటి కార్యక్రమాల ద్వారా రాష్ట్రం అత్యవసర సేవలు అందిస్తుంది. గర్భిణీ స్త్రీల కోసం అంబులెన్సు లు, రవాణా సేవలు అందుబాటులో ఉన్నాయి.

★ తెలంగాణ శిశు ఆరోగ్య కార్యక్రమం ప్రత్యేక నవజాత శిశు సంరక్షణ యూనిట్లను (SNCUs) ఏర్పాటు చేస్తోంది, తెలంగాణలో మొత్తం 46 SNCUs అధునాతన వైద్య సాంకేతికతతో మేళవించి , శిక్షణ పొందిన ఆరోగ్య సంరక్షణ సిబ్బందితో పనిచేస్తున్నా యి. 2023-24 సంవత్సరం (జూన్ 2024 వరకు) లో మొత్తం 64,310 పిల్లలు SNCUs లో చేరారు.

★ **వైద్య విద్య మీద దృష్టి :** తెలంగాణ ప్రభుత్వం వైద్య కళాశాలల సంఖ్యను పెంచుతోంది, MBBS మరియు పీజీ సీట్ల సంఖ్యను పెంచుతూ, వైద్య విద్య మరియు ఆరోగ్య సంరక్షణ సేవలను మెరుగుపరచడంలో ముందడుగు వేస్తోంది. ఈ దిశగా మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టరేట్ విస్తృత పర్యవేక్షణ అందిస్తోంది.

## మాతా శిశు సంక్షేమం

★ ప్రసూతి మరియు శిశు ఆరోగ్యం: తెలంగాణ ప్రసూతి మరియు శిశు ఆరోగ్య ఫలితాలలో ప్రసూతి మరణాల రేటు 1,00,000 సజీవ జననాలకు 43 మరియు శిశు మరణాల రేటు 1,000 సజీవ జననాలకు 21గా నమోదైంది, ఇది జాతీయ సగటు కంటే మెరుగుగా ఉంది.

★ సమీకృత పిల్లల అభివృద్ధి సేవ (ICDS) 35,700 అంగన్ వాడీ కేంద్రాలను నిర్వహిస్తోంది. అంగన్ వాడీ సహాయ పంక్తి మరియు ఆరోగ్య లక్ష్మి వంటి కార్యక్రమాల ద్వారా ఆరోగ్య, పోషకాహారం మరియు విద్యా సేవలను ICDS అందిస్తుంది.

★ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 3,32,678 మంది గర్భిణులు మరియు బాలింతలకు, 7 నెలల నుంచి 3 ఏళ్లలోపుగల 10,04,408 మంది పిల్లలకు, 3 నుంచి 6 ఏళ్లలోపుగల 4,69,654 మంది పిల్లలకు, మరియు 8,947 మంది పోషకాహార లోపం గల పిల్లలకు ICDS సేవలు అందిస్తుంది. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో గతంలో అంగన్ వాడీ కేంద్రాలు లేని ప్రాంతాలలో మరింత మందికి సేవలను చేరువ చేసేందు కు మొబైల్ అంగన్‌వాడీ కేంద్రాలను ప్రవేశపెట్టారు.

★ ఒకే చోట పాఠశాల కేంద్రాలలోనే AWCల నిర్వహణ : ప్రభుత్వ పాఠశాలల్లో అంగన్ వాడీ కేంద్రాలను ఏర్పాటు చేయడం వలన పూర్వ పాఠశాల వాతావరణాన్ని మరియు అధికారిక విద్యపై ఆసక్తిని పిల్లలకు ముందే కల్పిస్తుంది. ఇప్పటి వరకు 15,640 అంగన్ వాడీ కేంద్రాలను ప్రభుత్వ పాఠశాల భవనాల ఆవరణల్లోకి తరలించారు.

★ రాష్ట్రంలో 35 బాలల వసతి గృహాలు పనిచేస్తున్నాయి. 2023-24లో సంరక్షణ మరియు రక్షణ అవసరమయ్యే 8,282 మంది బాలలను గుర్తిం చడం జరిగింది, 1,022 బాల్య వివాహాలను నిరోధించడం జరిగింది, 5,933 మంది పిల్లలకు స్పాన్సర్ షి ప్ మరియు సంరక్షణ అందిం చడం జరిగింది, ముస్కాన్ మరియు స్మైల్ ఆపరేషన్ల ద్వారా 4,851 మంది పిల్లలను రక్షించడం జరిగింది, అలాగే దేశీయ మరియు అంతర్జాతీయంగా 166 మంది బాలల యొక్క దత్తత ఆంక్షలను సులభతరం చేయడం వంటి సంఘటనలను కీలక విజయాలుగా పేర్కొనవచ్చు.

★ ట్రాన్స్ జెండర్ వ్యక్తుల కోసం రాష్ట్ర సంక్షేమ బోర్డు ట్రాన్స్ జెండర్ వ్యక్తు లకు సంబంధించిన విధానాలు, కార్యక్రమాలు, చట్టాలు మరియు ప్రాజెక్టులపై ప్రభుత్వానికి సలహా ఇస్తుంది. వారికి ఆర్థిక పునరావాస పథకం కింద గౌరవప్రదమైన జీవనోపాధిని కల్పించేందుకు చిన్న వ్యాపారాలను ప్రోత్సహించడానికి సబ్సిడీగా రూ.50,000 ఆర్థిక సహాయం అందిస్తున్నారు. ఈ పథకం కింద 65 మంది ట్రాన్స్ జెం డర్ లకు ఆర్థిక సహాయం అందించారు.



To order Books visit : www.targetgroups123.in

★ మహిళ ట్రాన్స్ జెండర్ల కోసం ప్రత్యేకంగా ఆశ్రమ గృహాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఉస్మానియా, గాంధీ ఆసుపత్రుల్లో లింగ నిర్ధారణ శస్త్రచికిత్సలు, హార్మోన్ల చికిత్సా సేవలు అందుబాటులో ఉన్నాయి. తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ సహకారంతో అన్ని జిల్లా ఆసుపత్రుల్లో ట్రాన్స్ జెండర్ల కోసం చికిత్సా కేంద్రాల ఏర్పాటు చేయనున్నారు . ట్రాన్స్ జెండర్ల సంబంధిత పథకాలు మరియు సేవలను అందించుటకు నిర్వహిస్తున్న సహాయక కేంద్రం (155326) అందిస్తుంది.

**ముఖ్యమైన ఆరోగ్య సూచికలు**

| సం. | సూచిక పేరు | నిర్వచనం | తెలంగాణ | భారత దేశం | మూలం |
|---|---|---|---|---|---|
| 1 | మాతృ మరణాల రేటు | ప్రతి 1,00,000 సజీవ శిశు జననాలకు మాతృ మరణాల సంఖ్య | 43 | 97 | SRS 2018 |
| 2 | శిశు మరణాల రేటు | ప్రతి 1,000 సజీవ శిశు జననాలకు శిశు మరణాల సంఖ్య | 21 | 28 | SRS 2020 |
| 3 | 5 సంవత్సరాల లోపు మరణాల రేటు | ప్రతి 1,000 సజీవ శిశువు జననాలకు 5 సంవత్సరాల లోపు మరణాల సంఖ్య | 23 | 32 | NFHS-5 |
| 4 | నవజాత శిశు మరణాల రేటు | ప్రతి 1,000 సజీవ శిశువు జననాలకు నవజాత శిశు మరణాల సంఖ్య | 15 | 20 | SRS 2020 |
| 5 | మొత్తం ఫర్టిలిటీ రేటు | పునరుత్పత్తి వయస్సులో ఉన్న ప్రతి ఒక్క మహిళకు పుట్టిన పిల్లల సంఖ్య | 1.5 | 2 | SRS 2020 |
| 6 | సంస్థాగత ప్రసవాలు | శాతం | 97 | 88.6 | NFHS-5 |
| 7 | జననాల రేటు | సంవత్సరానికి ప్రతి 1,000 మందికి జన్మించిన సజీవ శిశువుల సంఖ్య | 16.4 | 19.4 | SRS 2020 |
| 8 | మరణాల రేటు | సంవత్సరానికి ప్రతి 1,000 మందికి మరణించిన వారి సంఖ్య | 6 | 6 | SRS 2020 |

## పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి

★ **గ్రామీణ నీటి సరఫరా పథకాలు :** గ్రామీణ కుటుంబాలు మరియు పట్టణ ప్రాంతాలకు శుద్ధి చేసిన త్రాగునీరు అందించడంలో ఈ శాఖ ముఖ్యమైన విజయాలను సాధించింది. 2023-24 సంవత్సరానికి రూ. 464.34 కోట్లు బడ్జెట్ కేటాయించబడింది.

★ జాతీయ గ్రామీణ ఉపాధి హామీపథకం ద్వారా 40.62 లక్షల మందికి పని దినాలు లభించాయి, 12.09 కోట్లు పని దినాలు కల్పించబడ్డాయి. 2023-24 లో 3,155 కి.మీ. సీసీ రోడ్ల నిర్మాణం కోసం రూ. 1,263 కోట్లు ఖర్చు చేయడం జరిగింది.

★ వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా 2024-25 సంవత్సరానికి 2,002 లక్షల మొక్కలు నాటే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నారు. ఇందులో గ్రామీణాభివృద్ధి శాఖ కింద 637 లక్షల మొక్కలు నాటే లక్ష్యం పెట్టుకుంది.

★ 2023-24 లో పంచాయతీ రాజ్ సంస్థలను స్వతంత్ర అభివృద్ధి పనులు చేపట్టడానికి ఆర్థికంగా బలోపేతం చేయడానికి, ప్రభుత్వం రూ. 1,553.17 కోట్లు కేటాయించింది (జిల్లా పరిషత్తులకు - రూ. 79.41 కోట్లు, మండల పరిషత్తులకు - రూ. 153.58 కోట్లు, గ్రామ పంచాయతీలకు - రూ. 1,320.18 కోట్లు), 15వ ఆర్థిక సంఘం కింద రూ. 129.00 కోట్లు రాష్ట్ర మ్యాచ్ గ్రాంట్‌గా పొందింది.

★ NRUM గ్రామాల సమూహాలను సృష్టించి, ప్రాథమిక సేవలను మెరుగుపరచడం, స్థానిక ఆర్థికాభివృద్ధిని ప్రోత్సహించడం, గ్రామీణ జీవన విధానాన్ని కొనసాగించేట్టుగా సమగ్రంగా సమూహాలను అభివృద్ధి చేయడమే లక్ష్యం. 2023-24 ఆర్థిక సంవత్సరంలో, రూ. 4,247.25 లక్షలు వెచ్చించి 1,257 ప్రాజెక్టులను పూర్తి చేశారు. 2023 డిసెంబర్ నుంచి 48 ప్రాజెక్టులు పూర్తి చేయబడ్డాయి, వాటిపై రూ. 1,700.86 లక్షలు ఖర్చు చేశారు.



To order Books visit : www.targetgroups123.in

## పట్టణాభివృద్ధి

- ★ రోడ్డు మరియు వంతెనల అనుసంధానమును అభివృద్ధిపరచడానికి, ప్రభుత్వం 2023-24లో రూ.1385.00 కోట్ల అంచనా వ్యయంతో 1837 కి.మీ రోడ్లు మరియు 72 వంతెనలను మంజూరు చేసింది.
- ★ 2023-24 వర్షాకాల సీజన్లో హైదరాబాద్ మహానగరంలో 600 లక్షల మొక్కలు నాటాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. వాటిలో 322.25 లక్షల మొక్కలు నాటి 72.50 లక్షల మొక్కలు పంపిణీ చేశారు. అదేవిధంగా గ్రేటర్ మున్సిపాలిటీ పరిధిలో కోటి మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకోని 72.8 లక్షల మొక్కలు పంపిణీ చేశారు.
- ★ హైదరాబాద్ ప్రాంతీయ వలయ రహదారి (RRR) : 17 జాతీయ మరియు రాష్ట్ర రహదారులతో పాటు సంగారెడ్డి , తూప్రాన్, చౌటుప్పల్, ఆమన్ గల్, శంకర్ పల్లిలను కలుపుతూ 340 కి.మీ మేర నాలుగు వరుసల ప్రాంతీయ వలయ రహదారిని హైదరాబాద్ చుట్టూ నిర్మించేందు కు ప్రభుత్వం ఆసక్తి చూపుతోంది.
- ★ మూసీ నది పరీవాహక ప్రాంతం అభివృద్ధి: వినోద ఉద్యా నవనంలు, పిల్లల నీటి క్రీడలు, జలపాతాలు, వీది వ్యాపార జోన్లు, వ్యాపార ప్రాంతాలు మరియు షాపింగ్ మాల్లను ముఖ్యాంశాలు రూపొందించడానికి మూసీ నది వెంబడి 55 కి.మీ విస్తరణను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయిం చింది. 2024-25 కోసం ఓట్-ఆన్-అకౌంట్ బడ్జెట్ లో ప్రభుత్వం రూ.1,000 కోట్లు కేటాయించింది.
- ★ వనమహోత్సవం కార్యక్రమం కింద 2024-25 సంవత్సరానికి 2,002 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 1,009 లక్షల మొక్కలు నాటనున్నారు .
- ★ మార్చి 2024లో, దుండిగల్ లో 'ఉత్పన్నమైన ఇంధనాన్ని తిరస్కరణ' (RDF)ని ఉపయోగించి 14.5 మెగావాట్ల సామర్థ్యం గల 'చెత్త నుండి శక్తి' ప్లాంట్ కార్యకలాపాలు ప్రారంభించింది. మే 24, 2024 నాటికి, ఈ ప్లాంట్ దాదాపు 0.75 లక్షల మెట్రిక్ టన్నుల RDFని వినియోగించి దాదాపు 25.39 MU విద్యుత్‌ను ఉత్పత్తి చేసింది. రోజుకు 500 టన్నుల సామర్థ్యం గల నిర్మాణ మరియు కూల్చివేత వ్యర్థాల ప్లాంట్ ప్రస్తుతం శంషాబాద్ లో పరీక్ష దశలో ఉండగా, తూంకుంటలో మరో ప్లాంట్ నిర్మాణంలో ఉంది.


## పరిపాలన

- ★ రాష్ట్రంలోని ప్రజలు ఏ చౌక ధరల దుకాణం FPS నుండైనా వారికి అవసరమైన నిత్యావసర సరుకులను తీసుకునే అంతర్గత వెసులుబాటు కల్పించబడింది. అదేవిధంగా, తెలంగాణలోని 17,235 చౌక ధరల దుకాణాలకు గాను 17,151 దుకాణాలలో ఎలక్ట్రానిక్ పాయింట్ ఆఫ్ సేల్ (ePoS) పరికరాలను స్థాపించి, ఆన్‌లైన్ విధానంలో సరుకులను పంపిణీ చేయడం కోసం చౌక ధరల దుకాణాలను స్వయంచాలకంగా తయారు చేశారు, మిగిలిన 84 చౌక ధరల దుకాణాల్లో నెట్‌వర్క్ లేకపోవడం వలన మొబైల్ యాప్ ద్వారా నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తున్నారు.
- ★ వ్యక్తిగతంగా పెన్షన్ తీసుకొనుటకు హాజరు కాలేని పెన్షనర్లను సాంకేతికంగా గుర్తించుటకు Real - time Digital Authentication of Identity (RTDAI) అనే ముఖ గుర్తింపు టెక్నాలజీ ఉపయోగిస్తున్నారు. ముఖ్యంగా ఇది వికలాంగులు మరియు వృద్ధులకు సౌకర్యకరంగా ఉంటూనే వారికి పెన్షన్ భద్రతను కూడా కల్పిస్తుంది.
- ★ తెలంగాణ డయాగ్నస్టిక్స్ పథకం అనేది, ప్రజలకు స్నేహపూర్వక వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ ప్రారంభించిన పథకం.
- ★ తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (TGSRTC) ప్రయాణికులకు అనుకూలంగా రూపొందించిన ఇంటెలిజెంట్-టికెట్ ఇష్యూ మెషిన్ (i-TIMS) బస్ టికెటింగ్ ప్రక్రియను సులభతరం చేసే పథకం. ప్రయాణికులు తమ ప్రయాణానికి ముందే బస్‌లో టిక్కెట్లు నేరుగా i-TIMS మెషిన్ ద్వారా కొనుగోలు చేయవచ్చు. ఈ మెషిన్ అనేక చెల్లింపులను, అనగా నగదు, క్రెడిట్/డెబిట్ కార్డులు మరియు UPI (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్) చెల్లింపులను కూడా అనుమతిస్తుంది.
- ★ ప్రస్తుతం మహిళా శిశు సంక్షేమ శాఖ 35 భరోసా కేంద్రాలకు ఆర్థిక సహాయం అందిస్తోంది. ఇవి 24 జిల్లాలను, 6 కమిషనరేట్లను మరియు హైదరాబాద్‌లోని 3 పోలీస్ కమిసనరేట్ల పరిధిలో 5 కేంద్రాలను కవర్ చేస్తుంది.



To order Books visit : www.targetgroups123.in

### తెలంగాణకు ప్రస్తుత ధరల వద్ద GSVA రంగాల కూర్పు (౨౦౨౨-౨౩ మరియు ౨౦౨౩-౨౪)





Source: Directorate of Economics and Statistics, Government of Telangana

### వ్యవసాయం మరియు అనుబంధ కార్యకలాపాలు ప్రస్తుత ధరల వద్ద ౨౦౨౨-౨౩ మరియు ౨౦౨౩-౨౪ మధ్య GSVA కు సహకారం




Source: Directorate of Economics and Statistics, Government of Telangana

### జిల్లా వారీగా సగటు భూకమతాలు (హెక్టార్లలో)




| District | Avg. Lh (Ha) | District | Avg. Lh (Ha) |
|---|---|---|---|
| Adilabad | 1.53 | Wanaparthy | 0.86 |
| Kumuram Bheem | 1.39 | Jayashankar | 0.85 |
| Bhadradri Kothagudem | 1.30 | Rangareddy | 0.83 |
| Jogulamba Gadwal | 1.08 | Mahabubnagar | 0.83 |
| Narayanpet | 1.03 | Sangareddy | 0.83 |
| Nirmal | 1.00 | Rajanna Sircilla | 0.83 |
| Yadadri Bhuvanagiri | 1.00 | Medchal-Malkajgiri | 0.81 |
| Nagarkurnool | 0.98 | Nizamabad | 0.80 |
| Nalgonda | 0.97 | Siddipet | 0.78 |
| Jangaon | 0.95 | Jagtial | 0.77 |
| Mancherial | 0.93 | Peddapalli | 0.76 |
| Vikarabad | 0.92 | Hanumakonda | 0.75 |
| Suryapet | 0.92 | Karimnagar | 0.75 |
| Mulugu | 0.92 | Warangal | 0.74 |
| Khammam | 0.91 | Kamareddy | 0.73 |
| Mahabubabad | 0.87 | Medak | 0.60 |

Source: Agriculture Census 2021-22, Directorate of Economics and Statistics, Government of Telangana



To order Books visit : www.targetgroups123.in

# అభయ హస్తం

## (ఆరు హామీలు)

వివిధ సమగ్ర పథకాల ద్వారా తన పౌరుల సంక్షేమాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం "ఆరు హామీలు" (అభయ హస్తం) అమలు చేయాలని భావిస్తోంది. ఈ కార్యక్రమాలు వ్యవసాయ కార్మికులు, కౌలుదారులు, కార్మికులు, మహిళలు, పిల్లలు మరియు దివ్యాంగులు మొదలగు వ్యక్తులతో సహా అన్ని రంగాలకు చెందిన వ్యక్తులకు మద్దతుగా నిలుస్తుంది. వ్యక్తుల సమగ్ర ఆర్థికవృద్ధిని సాధించడంలో వారికి కావాల్సిన ఆర్థిక సహాయాన్ని అందించాలనే ప్రాథమిక దృక్పథంతో ఈ ఆరు హామీలు అయిన "మహాలక్ష్మి", "రైతు భరోసా",




"గృహ జ్యోతి", "ఇందిరమ్మ ఇండ్లు", "యువ వికాసం" మరియు "చేయూత" మొదలగు పథకాలనే అభయ హస్తంగా పిలుస్తారు.



To order Books visit : www.targetgroups123.in

### 1. మహాలక్ష్మి:

- మహిళలకు నెలవారీ రూ.2,500 ఆర్థిక సహాయం
- రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం
- రూ.500కు LPG సిలిండర్

### 2. రైతు భరోసా:

- ప్రతి సంవత్సరం రైతులకు మరియు కౌలు రైతులకు ఎకరాకు రూ.15,000.
- వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ.12,000.
- వరి పంటకు రూ.500 బోనస్.

### 3. గృహ జ్యోతి:

- ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్.

### 4. ఇందిరమ్మ ఇండ్లు:

- ఇల్లు లేని వారికి ఇంటి కోసం భూమి మరియు రూ.5 లక్షలు.
- తెలంగాణ ఉద్యమకారులందరికీ 250 చ.గజాల ఇంటి స్థలం.

### 5. యువ వికాసం:

- విద్యార్థులకు రూ.5 లక్షల విలువైన విద్యా భరోసా కార్డ్.
- ప్రతి మండలంలో తెలంగాణ అంతర్జాతీయ పాఠశాల.

### 6. చేయూత:

- వృద్ధులకు రూ.4,000 నెలవారీ పింఛన్లు.
- రూ.10 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా.

తక్కువ వ్యవధిలో, ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని విజయవంతంగా అమలు చేసింది. మహాలక్ష్మి పథకం కింద రూ.500/- సబ్సిడీతో LPG సిలిండర్లు అందజేస్తున్నారు. గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నారు మరియు రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా వర్తింపును రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచారు.

రాష్ట్ర ప్రజల సమగ్ర సంక్షేమానికి భరోసానిస్తూ, మిగిలిన పథకాలన్నింటినీ త్వరలో అమలు చేసేందుకు ప్రభుత్వం నిబద్ధతతో కట్టుబడి ఉంది.

30 జూన్ 2024 నాటికి ప్రారంభించబడిన కొన్ని పథకాల ఫలితాలు.


- మహాలక్ష్మి పథకం కింద ప్రయాణించిన మహిళా ప్రయాణికుల సంఖ్య : 62.13 కోట్లు
- రూ.500/- సబ్సిడీతో పంపిణీ చేయబడిన LPG సిలిండర్ల సంఖ్య : 54.75 లక్షలు
- 200 యూనిట్లలోపు ఉత్పత్తి చేయబడిన 'సున్నా' విద్యుత్ బిల్లుల సంఖ్య : 1.37 కోట్లు



To order Books visit : www.targetgroups123.in

# ఇందిరమ్మ ఇండ్లు

ప్రభుత్వం కొత్తగా ప్రారంభించిన 'ఇందిరమ్మ ఇండ్లు' గృహనిర్మాణ కార్యక్రమం, సమాజంలోని అట్టడుగు-సామాజిక-ఆర్థిక వర్గాల నుండి అర్హులైన కుటుంబాల గృహ అవసరాలను తీర్చడానికి ఒక సమగ్ర పథకం. వచ్చే ఐదేళ్లలో, 22.50 లక్షల ఇళ్లను నిర్మించాలని ఈ కార్యక్రమం యోచిస్తోంది, లబ్ధిదారులపై ఆర్థిక భారం లేకుండా చూసేందుకు ఒక్కో ఇంటికి ప్రభుత్వం పూర్తి సబ్సిడీతో రూ.5.00 లక్షలు అందజేస్తుంది. ఇప్పటికే ఇంటిస్థలం ఉన్నవారికి నియోజకవర్గానికి 3 వేల ఇళ్ల చొప్పున మొదటి సంవత్సరంలో 4.50 లక్షల ఇళ్లను నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమాలన్నీ బలహీన వర్గాల జీవన స్థితిగతులను మెరుగుపరచడానికి మరియు మహిళా సాధికారతకు మద్దతు ఇవ్వడానికి అమలు చేయబడుతున్నాయి.



# మహాలక్ష్మి

## రూ.500 కే LPG సిలిండర్

ఫిబ్రవరి 27, 2024న ప్రారంభించబడిన మహాలక్ష్మి LPG పథకం ప్రస్తుతం పౌరసరఫరాల శాఖ ద్వారా G.O.Ms.No.2, తేదీ:27-02-2024 క్రింద జారీ చేయబడిన స్పష్టమైన మార్గదర్శకాలు మరియు విధివిధానాలతో అమలు చేయబడుతోంది. ఈ పథకం సరసమైన ధరలో @Rs.500/- LPGని అందించడం లక్ష్యం, శుభ్రమైన వంట ఇంధనానికి ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తుంది. ఈ పథకం వార్షిక బడ్జెట్ రూ.707 కోట్లు, నెలవారీ కేటాయింపు రూ.59 కోట్లు. తెలంగాణ అంతటా జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి మరియు దిగువ తరగతి కుటుంబాలకు మద్దతు ఇవ్వడానికి ప్రభుత్వ నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.



To order Books visit : www.targetgroups123.in

### పథకం పనితీరు (02.07.2024 నాటికి)

| క్ర. సం. | వివరణ | మార్చి, 2024 వరకు | 01.04.2024 నుండి | మొత్తం |
|---|---|---|---|---|
| 1 | రీఫిల్ తీసుకున్న లబ్ధిదారులు (సంఖ్య) | 17,55,141 | 40,75,958 | 58,31,099 |
| 2 | ప్రేరేపించబడిన లబ్ధిదారులు (సంఖ్య) | 15,14,991 | 39,60,449 | 54,75,440 |
| 3 | OMCల నుండి ప్రేరేపించబడిన రాయితీ మొత్తం (రూ. కోట్లలో) | 49.06 | 114.90 | 163.96 |
| 4 | సబ్సిడీ జమచేయబడిన లబ్ధిదారులు (సంఖ్య) | 14,62,955 | 37,30,009 | 51,92,964 |
| 5 | లబ్ధిదారులకు జమ చేయబడిన సబ్సిడీ మొత్తం (రూ. కోట్లలో) | 47.52 | 108.10 | 155.62 |

## రాజీవ్ ఆరోగ్యశ్రీ

తెలంగాణ ప్రభుత్వము రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద భీమా కవరేజీని డిసెంబర్ 9, 2024 నాటికి ప్రతి కుటుంబానికి సంవత్సరానికి Rs. 5 లక్షల నుంచి Rs. 10 లక్షల వరకు డబుల్ చేయనున్నట్లు ప్రకటించింది. ప్రస్తుతం, ఈ పథకం 90.1 లక్షల BPL కుటుంబాలకు లాభాలను అందిస్తున్నది, 32 ప్రత్యేకతలలో వివిధ ఆరోగ్య సమస్యల కోసం 1,672 ప్యాకేజీలను కవర్ చేస్తుంది. ప్రస్తుతం, 364 ప్రైవేట్ ఆస్పత్రుల సహా 1,406 ఆరోగ్య సదుపాయాలు ఈ పథకం కింద ఎంపానెల్ చేయబడ్డాయి. 2014 నుండి, సుమారు 20 లక్షల లబ్ధిదారులు కవర్ చేయబడిన ప్రక్రియల కోసం ఉచిత వైద్య చికిత్స పొందారు. అదనంగా, డిసెంబర్ 9, 2023 నుండి మే 31, 2024 వరకు, 2,91,173 కేసులు రూ. 678.99 కోట్ల వ్యయంతో ముందుగా ఆమోదించబడ్డాయి.



To order Books visit : www.targetgroups123.in

# నారాయణ పేట - కొడంగల్ ఎత్తిపోతల పథకం

అధిక రాబడినిచ్చే నీటిపారుదల ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలని ప్రస్తుత ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దీనికి అనుగుణంగా, కరువు పీడిత జిల్లా అయిన నారాయణపేట జిల్లాలోని మక్తల్ నియోజకవర్గములో గల 25,783 ఎకరాలకు, నారాయణపేట నియోజకవర్గములో గల 20,472 ఎకరాలకు మరియు కొడంగల్ నియోజకవర్గములో గల 53,745 ఎకరాలకు సాగునీరు అందించాలానే లక్ష్యంతో ఫిబ్రవరి 21, 2024 న గౌరవ ముఖ్యమంత్రి ''నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం'' ను ప్రారంభించారు. ఈ పథకం ద్వారా చుట్టుపక్కల వారి తాగు నీటి అవసరాలు తీర్చడానికి 0.385 టీఎంసీల కేటాయించారు. ఈ నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం సర్వే కొరకు, వివరణాత్మక పరిశోధనలకు, డిజైన్లు మరియు అమలు కొరకు ప్రభుత్వం రూ.2,945 కోట్లను కేటాయించి, పరిపాలనా అనుమతులు కూడా మంజూరు చేసింది.

# మహాలక్ష్మి

## మహిళలకు TGSRTC బస్సులలో మహాలక్ష్మి ఉచిత ప్రయాణం

తెలంగాణలో నివాసముంటున్న బాలికలు, అన్ని వయసుల మహిళలు మరియు ట్రాన్స్ జెండర్ ఉచిత బస్సు ప్రయాణాన్ని అందించడం కొరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం ద్వారా డిసెంబర్ 9, 2023 నుండి తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నిర్వహించే పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ మరియు సిటీ మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో వారు ఉచితంగా ప్రయాణిస్తున్నారు. ఈ సేవను పొందేందుకు లబ్ధిదారులు తమ ఆధార్ కార్డ్ మరియు ఇతర చిరునామా రుజువును ఉపయోగించవచ్చు. ఈ పథకం యొక్క ముఖ్యమైన లక్షణం ఏమిటంటే, రాష్ట్రంలో ప్రయాణించే దూరం మరియు ఎన్నిసార్లు ప్రయాణించారు అనే దానిపై ఎలాంటి పరిమితి లేదు. 30 జూన్ 2024 నాటికి, మొత్తం 62.13 కోట్ల మంది మహిళా ప్రయాణికులు మహాలక్ష్మి పథకాన్ని వినియోగించడం వలన రవాణా ఛార్జీలు రూ.2,142.83 కోట్లు ఆదా చేసుకున్నారు.

మహిళలకు అనియంత్రిత చలనశీలతను అందించడం ద్వారా, విద్య, ఉపాధి, ఆరోగ్య సంరక్షణ మరియు ఇతర అవసరమైన సేవలకు వారి ప్రాధాన్యతలను మెరుగుపరచడం ద్వారా వారికి సాధికారతను అందిస్తుంది. రవాణా ఖర్చులను తొలగించడం ద్వారా, ఆర్థిక అడ్డంకులు వారి అవకాశాలను నిరోధించకుండా ఈ పథకం ఉపయోగపడుతుంది. తద్వారా రాష్ట్రంలో అధిక లింగ సమానత్వం మరియు సామాజిక-ఆర్థిక అభివృద్ధికి ప్రోత్సాహకంగా ఉంటుంది



To order Books visit : www.targetgroups123.in

# తెలంగాణా యాంటీ నార్కోటిక్ బ్యూరో

తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో (TGANB) అనేది మాదకద్రవ్యాల చట్టాలను అమలు చేయడానికి మరియు మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను నివారించడానికి ఏర్పాటు చేయబడిన రాష్ట్ర ప్రాథమిక సంస్థ. భారతదేశ విస్తృత నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (NCB) లో భాగంగా, TGANB మాదకద్రవ్యాల రవాణా, దుర్వినియోగాన్ని అరికట్టడమే లక్ష్యంగా అక్రమ మాదకద్రవ్యాల వ్యాపారంలో పాల్గొన్న వ్యక్తులను పరిశోధించడానికి మరియు అరెస్టు చేయడానికి పనిచేస్తుంది. నగరంలో మాదకద్రవ్యాల సమస్యలను పరిష్కరించడానికి హైదరాబాద్ పోలీసులు రెండు ప్రత్యేక బృందాలను కూడా ఏర్పాటు చేశారు. హైదరాబాద్ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ (HNEW), వ్యవస్థీకృత మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై దృష్టి సారిస్తుంది మరియు నార్కోటిక్స్ ఇన్వెస్టిగేషన్ సూపర్‌విజన్ వింగ్ (NISW) నేరారోపణలు నిర్ధారించడానికి పరిశోధనలలో మరియు కేసు దర్యాప్తులో సహాయపడుతుంది. NISWకి అసిస్టెంట్ కమీషనర్ నాయకత్వం వహిస్తున్నారు, అదనంగా ఇన్‌స్పెక్టర్, సబ్-ఇన్‌స్పెక్టర్ మరియు ఆరుగురు కానిస్టేబుళ్లు మద్దతు ఇస్తారు. పోలీస్ స్టేషన్ వారీగా డ్రగ్స్ విక్రేతలు మరియు వినియోగదారుల కుటుంబాలపై అవగాహన కార్యక్రమాలు






To order Books visit : www.targetgroups123.in

జరిగాయి, ఫలితంగా 622 కేసులు నమోదు చేయబడ్డాయి, 1,342 అరెస్టులు జరిగాయి. ప్రివెంటివ్ డిటెన్షన్ యాక్ట్ క్రింద 27 మంది డ్రగ్స్ నేరస్థులను అదుపులోకి తీసుకున్నారు. వివిధ శాఖల మధ్య ప్రయత్నాలను సమన్వయం చేయడానికి రాష్ట్ర స్థాయి NCORD సమావేశం నిర్వహించారు, NDPS చట్టం ప్రకారం స్వాధీనం చేసుకున్న మత్తు మందులను పారవేసేందుకు రాష్ట్ర స్థాయి 'నార్కోటిక్ డ్రగ్స్ మరియు సైకోట్రోపిక్ పదార్థాల తొలగింపు కమిటీని ఏర్పాటు చేశారు.

ఖమ్మం, రంగారెడ్డి, ఆదిలాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి, హైదరాబాద్, నల్గొండ, మహబూబ్‌నగర్, నిజామాబాద్ జిల్లాలను అక్రమ మాదక ద్రవ్యాల రవాణాకు గురవుతున్న జిల్లాలుగా గుర్తించారు. ఈ జిల్లాల్లో ఒక పునరావాస కేంద్రం మరియు ఒక డిఅడిక్షన్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ఇటీవల, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, హైదరాబాద్ కార్యాలయం, బ్యూరో ఉపయోగం కోసం 20 ఇన్నోవా క్రిస్టా, 7 బొలెరోయో, 50 హోండా షైన్ మరియు 9 హోండా యాక్టివా డిక్స్ లను కొనుగోలు చేసింది. తెలంగాణలో మాదక ద్రవ్యాల సమస్యను అధిగమించేందుకు ప్రభుత్వం అనుసరిస్తున్న సమగ్ర విధానాన్ని ఈ సూచికలు ప్రతిబింబిస్తున్నాయి.





To order Books visit : www.targetgroups123.in

# తెలంగాణా సైబర్ సెక్యూరిటీ బ్యూరో (TGCSB)

సైబర్ నేరాలను అరికట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంటోంది. ప్రజలు నివేదించిన సైబర్ క్రైమ్‌ల గురించి ఫిర్యాదులకు ప్రతిస్పందించడానికి మరియు వాటిపై చర్య తీసుకోవడానికి బ్యూరో ప్రత్యేక జాతీయ సహాయ కేంద్రం (1930 కాల్ సెంటర్)ను నిర్వహిస్తుంది. కర్ణాటక, మహారాష్ట్ర, గోవా, జార్ఖండ్ మరియు రాజస్థాన్ మొదలగు రాష్ట్రాలు సంయుక్తంగా ఏర్పాటు చేసుకున్న సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ టీమ్ (JCCT) కు TGCSB నోడల్ ఏజెన్సీగా పని చేస్తుంది. పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు ఆరు పోలీసు కమిషనరేట్ల పరిధిలో ఏడు ప్రత్యేక CCPS (సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లు) ఏర్పాటు చేశారు. అదనంగా, GRP సికింద్రాబాద్‌తో సహా రాష్ట్రవ్యాప్తంగా 21 జిల్లాలలో సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెల్స్ అనే 21 సహాయక యూనిట్లు కూడా ఉన్నాయి. ఇంకా, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, హైదరాబాద్ కార్యాలయం, బ్యూరో ఉపయోగం కోసం 10 ఇన్నోవా క్రిస్టా, 4 బొలెరోయో, 40 హోండా షైన్ మరియు 15 హోండా యాక్టివా డిక్స్ లను కొనుగోలు చేసింది. ఫిబ్రవరి 2024లో, స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ మద్దతుతో, సైబర్ క్రైమ్ బాధితులకు వారు కోల్పోయిన మొత్తాలను తిరిగి ఇచ్చే ప్రక్రియ సరళీకృతం చేయబడింది. మార్చి 18, 2024 నుండి, లోక్ అదాలత్ ద్వారా 5,191 మంది బాధితులకు సుమారు రూ.32 కోట్లు తిరిగి ఇవ్వబడ్డాయి.





To order Books visit : www.targetgroups123.in